ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -34 పేజీలు - 08 వెల - 06/- శుక్రవారం 16 మే 2025

# ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్...





- ఏపీలో ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేత
- మే 16 నుంచి జూన్ 2 వరకు బదిలీలకు ఆర్థిక శాఖ ఆమోదం
- ఒకేచోట ఐదేళ్లు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ
- వివిధ కేటగిరీల వారికి ప్రాధాన్యత, కొన్ని మినహాయింపులు
- విభాగాల వారీగా బదిలీ అర్హతలపై స్పష్టమైన మార్గదర్శకాలు

**అమరావతి, మే 15,( రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రియకు ఏపీ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఉద్యోగుల బదిలీలపై గతంలో విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మే 16వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల బదిలీలను చేపట్టేందుకు ఆర్థిక శాఖ అనుమతినిచ్చింది. ఇందుకు అనుగుణంగా, ఆయా ప్రభుత్వ శాఖల్లో బదిలీలకు సంబంధించిన అర్హతలు, ప్రాధాన్యతలపై విధివిధానాలతో కూడిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది.జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం... ఒకే స్థానంలో ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను కచ్చితంగా బదిలీ చేయాలని ఆదేశాలు వెలువడ్డాయి. మిగతాది 2లో...

# రాష్ట్రపతి,గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు?



- ఈ అధికారం మీకెవరిచ్చారు?
- రాజ్యాంగంలో అలాంటి ప్రొవిజన్ ఉందా?
- రాష్ట్రపతి,గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు
- తమిళనాడు గవర్నర్ కేసులో తీర్పుపై అభ్యంతరం
- సుప్రీం తీర్పుపై ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి
- ధర్మాసం సమాధానం ఇస్తుందా అన్న ఉత్కంఠ

తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పుసందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు.

2లో.

## రేషన్ వ్యవస్థ బలోపేతానికి అందరం కలిసి పని చేద్దాం

- ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతంపై మంత్రి నాదెండ్ల సమీక్ష
- విజయవాడలో డీలర్లు, ఆపరేటర్లతో సమావేశం
- రూ.46.10 ఖర్చుతో బియ్యం కొని పేదలకు పంపిణీ
- అందరి సహకారంతో పీడీఎస్‌ను మరింత పటిష్టం చేస్తామని వెల్లడి



# రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

## ఏపీలో పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు

**రూ.33 వేల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ -పరిశ్రమల ఆకర్షణే లక్ష్యమన్న సీఎం**

**అమరావతి, మే 15,( రిపబ్లిక్ న్యూస్):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 6వ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సుమారు రూ. 33 వేల కోట్లకు పైగా విలువైన 19 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ పెట్టుబడులు ప్రధానంగా ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో రానున్నాయి. వీటి ద్వారా సుమారు 35 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కుతాయని అంచనా.గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి ఆకర్షించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలిస్తున్నట్లు ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. గడచిన 11 నెలల కాలంలో ఎస్ఐపీబీ ఆరుసార్లు సమావేశమై, మొత్తం 76 ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.4,95,796 కోట్ల



పెట్టుబడులు రానుండగా, 4,50,934 మందికి ఉపాధి లభించనుంది. ఇప్పటికే కొన్ని సంస్థలు శంకుస్థాపనలు కూడా పూర్తిచేశాయి. మిగతాది 2లో...

## విజయవాడలో నేడు తిరంగా ర్యాలీ

- డిప్యూటీ సీఎం పవన్‌ను తిరంగా ర్యాలీకి రావాలని పురందేశ్వరి పిలుపు
- ఆపరేషన్ సిందూర్, భారత జవాన్లకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా బీజేపీ తిరంగా ర్యాలీ
- విజయవాడలో తిరంగా ర్యాలీ నిర్వహించాలని పురందేశ్వరి నిర్ణయం
- తిరంగా ర్యాలీలో పాల్గొనాలని కూటమి నేతలకు పురందేశ్వరి ఆహ్వానం



# యాపిల్‌కు ట్రంప్ మోకాలడ్డు

- భారత్‌లో యాపిల్ విస్తరణ వద్దని టిమ్‌కుక్‌కుచెప్పా
- అక్కడ ఐ ఫోన్లు తయారు చేయడంనాకు ఇష్టం లేదు
- భారత్‌లో వ్యాపారంకష్టమని చెప్పా
- దోహాలోఅమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలనవ్యాఖ్యలు
- సున్నా సుంకాలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న
- విదేశాంగశాఖ మంత్రి జైశంకర్

2లో.



# సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

- కాళేశ్వరం వద్ద సీఎం, మంత్రుల పుణ్యస్నానం
- సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి
- కాళేశ్వరం ఆలయ అభివృద్ధికి రేవంత్ రెడ్డి సంకల్పం
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళిక
- అభివృద్ధికి రూ.200 కోట్ల వరకు కేటాయింపు

**కాళేశ్వరం, మే 15,( రిపబ్లిక్ న్యూస్):**
కాళేశ్వరం ఆలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయ సమగ్రాభివృద్ధికి అవసరమైతే రూ.200 కోట్ల వరకు నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాల్లో భాగంగా నిర్వహించిన హారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మిగతాది 2లో...



# రాష్ట్రపతి,గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు?

న్యూఢిల్లీ, **మే 15,( రిపబ్లిక్ న్యూస్):**
తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పుసందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితంగా చెప్పాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియాపరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం వెల్లడించింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. ఆర్టికల్ 200 కింద బిల్లును ప్రవేశపెట్టినప్పుడు గవర్నర్‌కు అందుబాటులో ఉన్న రాజ్యాంగ ఎంపికలు ఏమిటి? ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణాధికారం వినియోగించడం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361 పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించు కునేటప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను సూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితిని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా?గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలా? ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందు గవర్నర్, రాష్ట్రపతి ఆర్టికల్ 200, 201 ప్రకారం తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమైనవేనా? ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర చట్టం అమలులోకి వస్తుందా? సుప్రీంకోర్టులోని ఏదైనా బెంచ్ ముందుగా ఒక కేసుకు గణనీయమైన రాజ్యాంగ వివరణ అవసరమా అని నిర్ణయించి దానిని ఆర్టికల్ 145(3) ప్రకారం ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు నివేదించాలా? ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు జారీ చేయడం సబబేనా? ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా కాకుండా వేరే మార్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టును రాజ్యాంగం అనుమతిస్తుందా? అంటూ ప్రశ్నలు సంధించారు. కాగా, రాజ్యాంగం ప్రకారం కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు గల అధికారాల పరిమితిపై రాష్ట్రపతి ముర్ము సంధించిన ప్రశ్నలకు సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ముర్ము ప్రశ్నించినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు ప్రశ్నలు సంధించినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీనికి సంబంధించి 415 పేజీల తీర్పు వెలువరించింది. వర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశిరచింది. బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు గల కారణాలనూ జత చేయాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టంచేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.

------

# కాళేశ్వరం ఆలయ పర్యాటక అభివృద్ధికి రూ.200 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)
ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖతో పాటు పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సరస్వతీ పుష్కరాలకు విచ్చేస్తున్న భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగాన్ని అభినందించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం మొట్టమొదటిసారిగా టెంట్ సిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.త్వరలోనే గోదావరి, కృష్ణా పుష్కరాలు రానున్నాయని తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాలకు దేశం నలుమూలల నుంచి భక్తులు కాళేశ్వరం పుణ్యక్షేత్రానికి తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. గోదావరి, కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహించే అదృష్టం తనకు కలగనుందని అన్నారు. కాళేశ్వరం క్షేత్ర వైభవాన్ని మరింత ఇనుమడింపజేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు.
కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ పుష్కరస్నానం ఆచరించారు. గురువారం సాయంత్రం కాళేశ్వరం చేరుకున్న సిఎం రేవంత్.. సరస్వతీ పుష్కర ఘాట్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పుష్కరస్నానం ఆచరించారు. ఆ తర్వాత సరస్వతీదేవి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు.అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుం. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నకి పుష్కరాలు మొదల య్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. దీంతో గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహిస్తోం. కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో ఇవాళ్టి నుంచి ఈనెల 26వ తేదీ వరకు సుమారుగా 12 రోజుల పాటు- సరస్వతీ న పుష్కరాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయడంతో పాటు- పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు- చేశారు.

# యాపిల్‌కుట్రంప్ మోకాలడ్డు

**భారత్‌లో యాపిల్ విస్తరణ వద్దని టిమ్‌కుక్‌కుచెప్పా**

**అక్కడ ఐ ఫోన్లు తయారు చేయడంనాకు ఇష్టం లేదు**

**భారత్‌లో వ్యాపారంకష్టమని చెప్పా**

**దోహాలోఅమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలనవ్యాఖ్యలు**

**సున్నా సుంకాలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న**

**విదేశాంగశాఖ మంత్రి జైశంకర్**




న్యూఢిల్లీ **మే 15,( రిపబ్లిక్ న్యూస్):**
భారతదేశంలో యాపిల్ ఉత్పత్తులను విస్తరించవద్దని ఆసంస్థ సిఈఓ టి మ్ కుక్ కు తాను చెప్పినట్లు అమెరికా ప్రె సిడెంట్ డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. దో హాలో ఒక బిజినెస్ కార్యక్రమంలో పా ల్గొ న్న ట్రంప్ యాపిల్ సిఈఓ టిమ్ కుక్ ను కలిసినప్పుడు ఆ సంస్థ భారతదేశం అం తటా తన ఉత్పత్తులను విస్తరించే ఆలోచన ఉన్నట్లు తెలిసిందని, అయితే భారతదేశంలో యాపిల్ విస్తరించాలని తాను కోరుకోవడం లేదని ఆయన కు చెప్పినట్లు ట్రం ప్ వివరించారు. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధించే దేశాలలో భారతదేశం ఒకటి అనీ, అందువల్ల భారతదేశంలో అమెరికన్ ఉత్పత్తులు అమ్మ డం చాలా కష్టమని ట్రంప్ అన్నారు. యాపిల్ సంస్థ చైనాలో ఎన్నో ప్లాంట్లను నిర్మించినా తాము సహించామని, భారతదేశంలో యాపిల్ ప్లాంట్లు నిర్మించడం తమ కు ఇష్టంలేదని, భారతదేశం తన అభివృద్ధిని తా నే చేసుకుంటుందని టిమ్ కుక్‌కు వివరించినట్లు ట్రంప్ వివరించారు. సి ఈఓ తో తన సంభాషణ తర్వాత అమెరికాలో యాపిల్ తన ఉత్పత్తిని పెంచనున్నట్లు ట్రంప్ చెప్పారు.తన చర్చల త ర్వాత భారతదేశంలో ఆపిల్ ప్రణాళికల్లో ఏమై నా మార్పు లు ఉంటాయా అన్న అంశాన్ని మా త్రం ట్రంప్ వివరించలేదు. భారత ఉక్కు, అల్యూమినియం ఎగుమతులపై అమెరికా సుంకాలను పెం చినందుకు ప్రతి స్పందనగా అమెరికాపై ప్ర తీకార సుంకాలను విధిస్తామని భారతదేశం హె చ్చరించిన కొద్దిరోజుల తర్వాత ట్రంప్ ఈ రకమై న వ్యా ఖ్యలు చేశారు.ఈ మధ్య కొన్ని ఉద్రిక్తతలు ఎదురైనప్పటికీ, భారత్ %- % అమెరికా మధ్య వాణి జ్య చర్చ లు ఇంకా కొనసాగుతున్నాయి. రెండు దేశా లు ఒప్పందాలను కుదుర్చుకునే దిశగా కృషి చేస్తున్నాయి.మరో విశేషం ఏమిటంటే.. దోహాలో అదే ప్రసంగంలో ట్రంప్ అమెరికా వస్తువులపై సుంకాలను తొలగించే ప్రతిపాదనను భారతదేశం అందించినట్లు ట్రంప్ ప్రకటించారు.ఆపిల్ కొన్ని ఏళ్లుగా భారతదేశంలో తమ తయారీ ప్రక్రియను క్రమం గా పెంచుతోంది. ఫాక్స్ కాన్ , విస్ట్రాన్ వంటి కాం టాక్ట్ తయారీదారుల ద్వారా కంపెనీ దేశంలో అ నేక ఐఫోన్ మోడళ్లను తయారు చేస్తోంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడం అనే భారత విధానాలకు అనుగుణంగా ఈ ప్రయత్నాలు చేస్తున్నది.

**సున్నా సుంకంపై నిర్ణయం తీసుకోలేదు**

అమెరికా ఉత్పత్తులపై జీరో టారిఫ్ ఆఫర్‌పై ఇం కా ఏమీ నిర్ణయం కాలేదని విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేసారు.అమెరికాతో వాణి జ్య చర్చలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, ఆ చ ర్చలలో తుది నిర్ణయం జరగలేదని ఆయన అ న్నా రు. చర్చలలో చాలా చిక్కుముడులు ఉన్నాయ ని, ప్రతి అంశం పై నిర్ణయం జరిగేవరకూ ఏమీ చె ప్పలేమని, ఏదైనా వాణిజ్య ఒప్పందం పరస్పరం ప్ర యోజనకరంగా ఉండాలని, అప్పుడే ఉభయ దే శాలకు ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి అ న్నారు. వాణిజ్య ఒప్పందం విషయంలో భారతదే శం అదే కోరుతున్నట్లు మీడియాకు తెలిపారు. ట్రంప్ దోహాలో మాట్లాడుతూ భారతదేశం అమెరికాకు సున్నా సుంకాలతో వాణిజ్య ఒప్పందాన్ని అందించిందని ప్రకటించిన కొద్ది సేపటికే జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్...

(మొదటి పేజీ తరువాయి)
అదేవిధంగా, పదోన్నతి పొందిన తర్వాత కూడా ఒకే ప్రాంతంలో ఐదేళ్లుగా కొనసాగుతున్న వారికి సైతం ఈ బదిలీలు వర్తించనున్నాయి. అయితే, ఐదేళ్ల లోపు సర్వీసు ఉన్న ఉద్యోగులు వ్యక్తిగత అభ్యర్థనల మేరకు బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు.కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న ఉద్యోగులకు బదిలీల నుంచి మినహాయింపు లేదా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. వచ్చే ఏడాది (2026) మే 31వ తేదీలోగా పదవీ విరమణ చేయనున్న ఉద్యోగులకు ఈ సాధారణ బదిలీల నుంచి మినహాయింపు లభిస్తుంది. దృష్టి లోపం కలిగిన (అంధులైన) ఉద్యోగులు కోరుకుంటే, వారి బదిలీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మానసిక వికాస సమస్యలున్న పిల్లల తల్లిదండ్రులైన ఉద్యోగులకు, వారి విజ్ఞప్తి మేరకు బదిలీల్లో ప్రాధాన్యత కల్పిస్తారు.అంతేకాకుండా, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా విధులు నిర్వర్తించిన ఉద్యోగులకు, వారు కోరిన పక్షంలో బదిలీల్లో ప్రాధాన్యత దక్కుతుంది. వైద్యపరమైన కారణాలతో బదిలీ కోరే ఉద్యోగుల అభ్యర్థనలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. వితంతువులైన ఉద్యోగినులు వారి వినతి మేరకు బదిలీల్లో ప్రాధాన్యం పొందుతారు. భార్యాభర్తలైన ఉద్యోగులు (స్పౌజ్ కేసులు) ఒకేచోట లేదా సమీప ప్రాంతాల్లో పనిచేసేలా వారి బదిలీలకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది.

# రేషన్ వ్యవస్థ బలోపేతానికి అందరం కలిసి పని చేద్దాం

**ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతంపై మంత్రి నాదెండ్ల సమీక్ష**

అమరావతి, **మే 15,( రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)ను మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ కానూరులోని సివిల్ సప్లైస్ భవన్‌లో చౌక దుకాణాల అసోసియేషన్ ప్రతినిధులు, మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (ఎండీయూ) ఆపరేటర్లతో నేడు మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అనేక పల్లెలు, గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలలో ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం కోసం పేద ప్రజలు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిత్యావసరాలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.
పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం కిలో బియ్యాన్ని రూ. 46.10 పైసలు వెచ్చించి కొనుగోలు చేసి, లబ్ధిదారులకు అందిస్తోందని మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 29 వేల చౌక దుకాణాల ద్వారా నెలకు 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యం, 6,500 మెట్రిక్ టన్నుల పంచదారతో పాటు ఇతర నిత్యావసర వస్తువులను ప్రజలకు చేరవేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేసి, పారదర్శకంగా నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సహకారంతో ముందుకు సాగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ వ్యవస్థలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మన్వీర్ జిలాని, వివిధ జిల్లాల నుంచి వచ్చిన చౌక దుకాణాల సంఘం ప్రతినిధులు, ఎండీయూ ఆపరేటర్లు పాల్గొన్నారు. వారు తమ సమస్యలను, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

# విజయవాడలో నేడు తిరంగా ర్యాలీ

**డిప్యూటీ సీఎం పవన్‌ను తిరంగా ర్యాలీకి రావాలని పురందేశ్వరి పిలుపు**

అమరావతి, **మే 15,( రిపబ్లిక్ న్యూస్):**
ఆపరేషన్ సిందూర్, భారత జవాన్లకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా బీజేపీ తిరంగా ర్యాలీని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీంతో విజయవాడలోనూ తిరంగా ర్యాలీ నిర్వహించాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నిర్ణయించారు. రేపు (శుక్రవారం) ఈ ర్యాలీ నిర్వహించనున్నారు. విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ జరగనుంది.
ఈ క్రమంలో తిరంగా ర్యాలీలో పాల్గొనాలని కూటమి నేతలను పురందేశ్వరి ఆహ్వానించారు. ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఆమె ఫోన్ చేసి, ర్యాలీలో పాల్గొనాలని కోరారు. దీంతో పురందేశ్వరి పిలుపు మేరకు జనసేనాని ఈ ర్యాలీలో పాల్గొంటానని చెప్పారు. ఇక, ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు కూడా పాల్గొంటారని పురందేశ్వరి వెల్లడించారు.

# రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)
6వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు :

6వ ఎస్ఐపీబీ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 19 సంస్థలకు సంబంధించి రూ. 33,720 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 34,621 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

ఐ అండ్ సి డిపార్ట్‌మెంట్:
1) డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : కుమరవరం, అనకాపల్లి జిల్లా – రూ.1,560 కోట్ల పెట్టుబడులు, 1,800 ఉద్యోగాలు
2) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ : పాలసముద్రం, శ్రీ సత్యసాయి జిల్లా – రూ.1,400 కోట్ల పెట్టుబడులు, 800 ఉద్యోగాలు
3) పీయూఆర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : ఓర్వకల్, కర్నూలు జిల్లా – రూ.1,286 కోట్ల పెట్టుబడులు, 1,200 ఉద్యోగాలు
4) బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా – రూ.2,300 కోట్ల పెట్టుబడులు, 1,750 ఉద్యోగాలు
5) జుపిటర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా – రూ.2,700 కోట్ల పెట్టుబడులు, 2,216 ఉద్యోగాలు
టెక్స్‌టైల్ డిపార్ట్‌మెంట్:
6) రాంభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా – రూ.228 కోట్ల పెట్టుబడులు, 250 ఉద్యోగాలు
7) మోహన్ స్పింటెక్స్ : మాలవల్లి, కృష్ణా జిల్లా – రూ.482 కోట్ల పెట్టుబడులు, 1,525 ఉద్యోగాలు
8) ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ : అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా – రూ.1,779 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు
ఏపీఐఐసీ డిపార్ట్‌మెంట్:
9) వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా – రూ.1,061 కోట్ల పెట్టుబడులు, 10,098 ఉద్యోగాలు
10) అలీప్ కుప్పం : చిత్తూరు జిల్లా – రూ.5 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు
ఎనర్జీ డిపార్ట్‌మెంట్:
11) నితిన్ సాయి కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : ఏలూరు జిల్లా – రూ.150 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు
12) దేశ్‌రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు – రూ.2,920 కోట్ల పెట్టుబడులు, 230 ఉద్యోగాలు
13) ఆంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కడప జిల్లా – రూ.3,941 కోట్ల పెట్టుబడులు, 260 ఉద్యోగాలు
14) బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు – రూ.9,000 కోట్ల పెట్టుబడులు, 3,900 ఉద్యోగాలు
టూరిజం డిపార్ట్‌మెంట్:
15) బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్ పి: తిరుపతి – రూ.150 కోట్ల పెట్టుబడులు, 350 ఉద్యోగాలు
16) స్రవంతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి – రూ.327 కోట్ల పెట్టుబడులు, 570 ఉద్యోగాలు
17) వరుణ్ హాస్పటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ : విశాఖపట్నం – రూ.899 కోట్ల పెట్టుబడులు, 1,300 ఉద్యోగాలు

ఐటీ డిపార్ట్‌మెంట్:
18) డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా – రూ.2,475 కోట్ల పెట్టుబడులు, 5,150 ఉద్యోగాలు
19) సెన్స్‌రెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : కర్నూలు జిల్లా – రూ.1,057 కోట్ల పెట్టుబడులు, 622 ఉద్యోగాలు

# మున్సిపాలిటీ చెత్త పని

## టిడ్కో గృహా నివాసుల ఆరోగ్యాన్ని దెబ్బతీయటానికి వారధిలా మారిన మున్సిపాలిటీ

**చెత్తను మున్సిపాలిటీ వాహనాలలో తీసుకు వెళ్లకుండా టిడ్కో పరిసర ప్రాంతాలలో కాల్చివేసిన పారిశుధ్య కార్మికులు**

**టిడ్కో గృహాలను పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు, మున్సిపాలిటీ అధికారులు**







**నంద్యాల నూనెపల్లె, మే 15, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణంలోని ఎస్సార్ బీసీ రోడ్డు వద్ద గల టిడ్కో గృహాలలో రోడ్డుల పై ఉన్న చెత్తను పారిశుధ్య కార్మికులు శుభ్రం చేసి టిడ్కో గృహ నివాసులు రోడ్డు ప్రక్కల వేసిన చెత్తాచెదారాలను గురువారం అక్కడే మంట పెట్టి కాల్చివేసి పారిశుధ్య కార్మికులు పొగతో నింపివేశారు. చెత్త డబ్బాలు ఉండవు, చెత్త వాహనలు రావు అయినా కూడా పారిశుధ్య కార్మికులు చెత్తను వాహనాల్లో తీసుకు వెళ్లకుండా ఇక్కడే టిడ్కో గృహాల పరిసర ప్రాంతాల్లో కాల్చి వేసి మా పిల్లల, మా ఆర్యోగ్యాలు దెబ్బతింటే ఎవరు బాధ్యులు అవుతారని, ఇక్కడ ప్రథమ చికిత్సలు చేయడానికి కనీసం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం కూడా లేదని స్థానిక టిడ్కో గృహ నివాసులు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగకుండా ఉన్న టీడ్కో గృహాలు.. ఇప్పటికీ అలానే ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిడిపి ప్రభుత్వంలోనే ప్రారంభించిన టిడ్కో గృహాలు జగన్ ప్రభుత్వంలో చంద్రబాబుపై కక్ష సాధింపుతో అభివృద్ధి నిర్లక్ష్యం చేశాడని అంటారు. ఇప్పుడు మరలా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అయినా కూడా టిడ్కో గృహాల అభివృద్ధికి చిన్న చిన్న లోటుపాట్లు ఉన్న కూడా అభివృద్ధి చేయడం లేదని స్థానిక టిడ్కో నివాసులు అనుకుంటున్నారు. టిడ్కో గృహాల అన్ని పరిసర ప్రాంతాలైన నందమూరి నగర్, వైఎస్సార్ నగర్, అతి ఖరీదైన రాయల్ హెూమ్స్ లలో చెత్త వాహనాలు వస్తూ చెత్తను తీసుకువెళ్తూ ఉంటారు. కానీ వాటికి సమీపంలో ఉన్న టిడ్కో గృహాలకు చెత్త వాహనాలు అసలు ఎందుకు రావు అని స్థానికులకు ప్రశ్నార్థకంగా మారింది. కనీసం చెత్త డబ్బాలైనా మున్సిపాలిటీ వారు ఏర్పాటు చెయ్యాలి కదా అని.. ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారు.. ఎమ్మెల్యే, ఎంపిలైనా రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారుల పై ఎలాంటి చర్యలు తీసుకోరా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, మున్సిపాలిటీ అధికారులు స్పందించి స్థానిక టిడ్కో గృహాల సమస్యలను పరిష్కరించాలని టిడ్కో గృహాల లబ్ధిదారులు కోరుతున్నారు.

# రాయలసీమ హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి -బొజ్జ




**నంద్యాల మే 15 (రిపబ్లిక్ న్యూస్) :**
ఎన్నికలలో ప్రజలకు హామీలు ఇచ్చిన సిద్దేశ్వరం అలుగు నిర్మాణం, గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వం ఇప్పటికీ కార్యాచరణ చేయకపోవడం వలన రాయలసీమ సమాజం తీవ్ర ఆవేదనలో వుందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు.

సిద్దేశ్వరం అలుగు 9 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 31 న సంగమేశ్వరంలో నిర్వహించే ప్రజాబహిరంగసభ విజయవంతంలో భాగంగా గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో గోడపత్రికలను సమితి కార్యవర్గ సభ్యులు విడుదల చేసారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ.. 2009 సంవత్సరంలో వచ్చిన వరదల ప్రభావంతో శ్రీశైలం రిజర్వాయర్ దగ్గర భారీ గొయ్యి ఏర్పడంతో శ్రీశైలం ప్రాజెక్టు భద్రతపై తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయన్నారు. 2009 లో వచ్చిన వరదల తరువాత నేటి వరకు ఉన్న ప్రభుత్వాలు శ్రీశైలం ప్రాజెక్టు భద్రత గురించి పట్టించుకోకపోవడం వలన ప్రాజెక్టు ఉనికికే ప్రమాదం ఏర్పడిందని విమర్శించారు.

శ్రీశైలం ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించడం అభినందనీయమే గానీ...ఇప్పటి వరకు తనకు తెలీదని ముఖ్యమంత్రి చెప్పడం రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థ ఏవిధంగా ఉందో ముఖ్యమంత్రి అర్థం చేసుకోవాలని హితవు పలికారు. ఒక్క శ్రీశైలం ప్రాజెక్టే కాదు..రాయలసీమలో తెగిపోయిన అలగనూరు, కొట్టుకుపోయిన అన్నమయ్య, రేపో మాపో తెగే పరిస్థితిలో వున్న గోరుకల్లు రిజర్వాయర్ లపై కూడా ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి నివేదికలు తెప్పించుకుని తక్షణమే స్వీయ పర్యవేక్షణలో కార్యాచరణ చేపట్టాలని చంద్రబాబుకి విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థగా మారకముందే రాయలసీమ ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేపట్టాలని, ప్రాజెక్టుల కింద డిస్ట్రిబ్యూటీస్, పంట కాలువల నిర్మాణాలు చేపట్టాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం, వేదవతి ఎత్తిపోతల పథకాలు చేపట్టాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక ఉద్యమాలు నిర్వహించిన నేపథ్యంలో ఈ ప్రాజెక్టులకు నిధుల మంజూరు చేయకుండా అమరావతి, పోలవరంలకే వేలాదికోట్ల రూపాయలు కేటాయిస్తూ రాయలసీమ ప్రాజెక్టులపై వివక్షత చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏపీ అంటే అమరావతి.. పోలవరమే కాదని ఇది అందరిప్రదేశ్ గా గుర్తెరిగి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కూడా నిధులు కేటాయిస్తూ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాయలసీమకు జరుగుతున్న అన్యాయాలు, వివక్షతలపై ఈ నెల 31 న సంగమేశ్వరంలో జరిగే ప్రజాబహిరంగసభలో ప్రభుత్వ తీరును ఎండగడతామని తెలిపారు. కృష్ణా జలాల నిర్వహణకు కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలు జిల్లాలో కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయకుండా అమరావతికి తరలించడం రాయలసీమకు మరణ శాసనం విధిస్తూ, అమరావతిలో ఏర్పాటుకు అడుగులు వేయడం ఏ విధంగా సమంజసమని సూటిగా ప్రశ్నించారు. కేవలం 1500 కోట్ల రూపాయలను కేటాయిస్తే పదిలక్షల ఎకరాలకు నీరంది సంవత్సరానికి పదివేల కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన వస్తుందని ప్రభుత్వానికి పలు రూపాలలో నివేదిస్తే ప్రభుత్వం నుంచి ఏ స్పందనా రాకపోవడం ఇది రాయలసీమ పట్ల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాయలసీమ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల క్షేత్ర స్థాయి స్థితిగతులపై చర్చించడానికి చంద్రబాబునాయుడు గారు చొరవ చూపాలని అందుకు రాయలసీమ రైతు సంఘాలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో మన సాగునీటి హక్కుల కోసం..రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం ఈ నెల 31 న సంగమేశ్వరంలో ప్రజా బహిరంగసభను నిర్వహిస్తున్నామని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, న్యాయవాది అసదుల్లా,నిట్టూరు సుధాకర్ రావు, భాస్కర్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, కృష్ణమోహన్ రెడ్డి, పట్నం రాముడు, జానో జాగో కన్వీనర్ మహబూబ్ భాష, రాఘవేంద్రగౌడ్, నరశింహులు, మహమ్మద్ పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయం 2.0 ద్వారా నాటు సారా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

**నాటుసారా నివారణకు 14405 టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు - జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**






**నంద్యాల ప్రతినిధి, మే, 15, రిపబ్లిక్ న్యూస్ :-**
నవోదయం 2.0 ద్వారా జిల్లాలో నాటు సారా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నవోదయం 2.0 కార్యక్రమ పటిష్ట అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఈఓ జనార్ధన్ రెడ్డి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో నాటు సారా నిర్మూలన కోసం నవోదయం 2.0 అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో నాటు సారా నిర్మూలన కోసం ముఖ్యంగా గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి ప్రజా ప్రతినిధుల ద్వారా నాటు సారా దుష్ప్రభావాలను వివరిస్తూ, కళాజాతాల కార్యక్రమాల ద్వారా కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 19 గ్రామాలు ఏ కేటగిరీ, 19 గ్రామాలు బి కేటగిరీ, 91 గ్రామాలు సి కేటగిరీలుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరిని నిల్వరించడానికి విఎఓ, విఆర్ఓ, సచివాలయ సిబ్బందితో కమిటీలు ఏర్పాటు చేశామని, సంబంధిత వ్యక్తుల సహకారంతో తనిఖీలు నిర్వహించి నాటు సారా నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. సి కేటగిరీలో ఉన్న 91 గ్రామాల్లో 27 గ్రామాలను, బి కేటగిరీలో ఉన్న 19 గ్రామాల్లో 6 గ్రామాలను, ఏ కేటగిరీలో ఉన్న 19 గ్రామాల్లో 2 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వ్యక్తులపై బిఎన్ఎస్ఎస్ యాక్ట్ ద్వారా బైండ్ ఓవర్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3,474 లీటర్ల నాటు సారా సీజ్ చేయడంతో పాటు, 45,963 లీటర్ల ఫెర్మెంటెడ్ (పుల్లటి) బెల్లం, 1250 కేజీల బెల్లాన్ని కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎక్సైజ్ శాఖ వారి తరఫున ఇప్పటి వరకు 198 కేసులు, పోలీసు సహకారంతో 47 కేసులను కూడా నమోదు చేసి చర్యలు తీసుకోవడంతో పాటు దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. సారా వ్యసనాల నుండి మాన్పించేందుకు డిఆర్డిఎ, డ్వామా, మెప్మా సిబ్బంది అందరూ ఇంటింటి సర్వే ప్రక్రియను చేపట్టడంతో పాటు వారికి జీవన ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విక్రయ దారుల దగ్గర ఉండాల్సిన బెల్లం నిల్వల కంటే అధికంగా ఉంటే అందుకు తగ్గ లైసెన్సులు ఉన్నాయా లేదా అని పరిశీలించుకోవాలని ఫుడ్ సేఫ్టీ, మార్కెటింగ్ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. అటవీ ప్రాంతాలలో కూడా నాటు సారా తయారీ నియంత్రణకు ఫారెస్ట్, ఎక్సైజ్ సిబ్బంది సహకారంతో కూడా తనిఖీలు చేయాలన్నారు. నాటుసారా నివారణకు 14405 టోల్ ఫ్రీ నెంబరు కూడా ఏర్పాటు చేసినట్లు డిఆర్ఓ తెలిపారు. ప్రాహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ మాట్లాడుతూ సారా వంటి నష్టదాయక పదార్థాలపై నిర్దాక్షిణ్యంగా పోరాటం జరగాలని, దీని నిర్మూలనకు ప్రభుత్వ నిష్టతో ప్రారంభించిన "నవోదయ 2.0" కార్యక్రమాన్ని గ్రామా స్థాయికి విస్తరించాలని సూచించారు. మత్తుకు బానిసలైన బాధితుల పునరావాసానికి అవసరమైన మానసిక, వైద్య, మరియు సామాజిక సహాయాలను సమకూర్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, మద్యం నియంత్రణ శాఖ, గ్రామ సచివాలయాలు మరియు స్థానిక స్వయంసేవక సంఘాల సమన్వయం కీలకమని పేర్కొన్నారు. ప్రతి మండలంలో ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించాలన్నారు. స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు సారా దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా బాధితుల గుర్తింపు మరియు కౌన్సిలింగ్ చేపట్టాలన్నారు. ఎక్సైజ్ శాఖతో సమన్వయం చేసుకొని అక్రమ మద్యం తయారీ, అమ్మకాలను అరికట్టాలన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును

## మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, మే 15, రిపబ్లిక్ న్యూస్::**
రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిశారు.

గురువారం సాయంత్రం నంద్యాల ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఉన్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ నా మిత్రుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘ మంత్రి వర్గ సహచరుడు ప్రస్తుత రాష్ట్ర న్యాయ, ముస్లిం మైనారటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ 75 వ పుట్టినరోజు ను పురస్కరించుకొని నంద్యాలకు వచ్చానన్నారు. ఇంత దూరం మీరూ వచ్చారంటే మీ ఇద్దరి అనుబంధం, స్నేహం తెలియజేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# కేజీబీవీ హాస్టల్ సీట్లు పెంచాలని వినతి




**హొళగుంద : ప్రతినిధి మే 15 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూల్ డీఈఓ ఆఫీసు లో ప్రాజెక్టు డైరెక్టర్ శ్యామల రావు కు ఆలూరు నియోజకవర్గం లో కస్తూరి గాంధీ బాలికల విద్యలయం కేజీబీవీ హాస్టల్ సీట్లు పెంచాలని వినతి పత్రం ఇచ్చిన జిల్లాఉపాధ్యాక్షుడు యస్ కె గిరి మాట్లాడుతూ జిల్లా లో ఆలూరు నియోజకవర్గం వెనుక పడిన ప్రాంతం కేజీబీవీ సీట్లు లేక విద్యర్థులు ఇబ్బంది పడుతున్నారు అప్లే చేసుకున్న కొంతమంది విద్యర్థులు మాత్రమే వచ్చిన్నాయి మిగతా విద్యార్థులు సీట్లు రా లేక చదువు మధ్యలో ఆపేస్తారు కావున అన్ని కేజీబీవీ హాస్టల్ సీట్లు పెంచి విద్యార్థులు చదువుకోవడన్ని అవకాశం ఇవ్వాలని కోరుచున్నాము.

# మీరు చేసిన సాయం వల్లే చదువు కొనసాగిస్తున్నాం

**యువనేత లోకేష్ కు విద్యార్థినుల కృతజ్ఞతలు**

**చదువు పూర్తయ్యే వరకు బాధ్యత తీసుకుంటానన్న లోకేష్**

**ఉత్తమ కార్యకర్త కుటుంబసభ్యులను సత్కరించిన యువనేత**



**గుంతకల్లు,:: ప్రతినిధి మే 15 రిపబ్లిక్ న్యూస్**
కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న తమను అన్నలా ఆదుకున్న యువనేత నారా లోకేష్ లోకేష్ చేసిన సాయాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటామని గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. గుంతకల్లు నియోజకవర్గం శంకరబండకు చెందిన బోనాసి ప్రభాకర్ రెండో విడత కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయారు. ఇంటికి పెద్దదిక్కును కోల్పోవడంతో ఆయన భార్య, కుమార్తెలకు ఏంచేయాలో పాలుపోలేదు. అప్పటికి పెద్ద కుమార్తె పురంధేశ్వరి బి.టెక్ ఫస్టియర్ చదువుతుండగా, మరో కుమార్తె స్నేహలత ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తిచేసింది. నంద్యాలలో యువగళం పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో ప్రభాకర్ భార్య, కుమార్తెలు యువనేత లోకేష్ ను కలిసి తమ కష్టాలు చెప్పుకున్నారు. దీంతో చలించిన లోకేష్ ఆ ఇద్దరు బిడ్డలను తాను చదివిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పెద్దకుమార్తె పురంధేశ్వరికి ఫీజు తానే చెల్లిస్తూ చదివిస్తున్నారు. చిన్న కుమార్తె స్నేహలతను హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ కళాశాలలో డిగ్రీ చదివిస్తున్నారు. ప్రభాకర్ భార్య, కుమార్తెలు గురువారం గుత్తిలో మంత్రి లోకేష్ ను కలిసి తమ కుటుంబాన్ని కష్టకాలంలో ఆదుకున్నారంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఆ ఇద్దరు విద్యార్థినుల చదువు పూర్తయ్యే వరకు తాను అండగా ఉంటానని యువనేత లోకేష్ భరోసా ఇచ్చారు. ఇదిలావుండగా పామిడికి చెందిన ఉత్తమ కార్యకర్త, యూనిట్ ఇన్చార్జి పివి శివకుమార్ యాక్సిడెంట్ లో ప్రాణాలు కోల్పోయారు. గుత్తిలో ఉత్తమ కార్యకర్తల సమావేశం సందర్భంగా ఆయన భార్య, కుమారుడ్ని పిలిపించి మంత్రి లోకేష్ ప్రత్యేకంగా సత్కరించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# బైరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటా

**- ప్రధాన మంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ లకు కృతజ్ఞతలు**

**- నంద్యాల జిల్లా రైల్వే సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తా.**

**- జోనల్ రైల్వే వినియోగదారుల కన్సల్టెటివ్ కమిటీ మెంబెర్ నాగేశ్వరరావు.**



**నంద్యాల, మే 15, రిపబ్లిక్ న్యూస్ ::**
నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ల కుటుంబానికి రుణపడి ఉంటానని, తనకుభారత ప్రభుత్వం రైల్వే సికింద్రాబాద్ జోనల్ వినియోగదారుల కన్సలటేటివ్ కమిటీ మెంబర్ గా అవకాశం కల్పించన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని జోనల్ రైల్వే వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ మెంబెర్ ఎ. నాగేశ్వరావు అన్నారు.

గురువారం నందికొట్కూరులోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటిలో తనకు రైల్వే లో పదవి వచ్చినందుకు విలేకరుల సమావేశం నిర్వహించారు. తనను కలిసి కంగ్రాట్స్ చెప్పేందుకు వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులతో ఆయన మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని నాకు ఈ పదవి వచ్చిందన్నారు. గతంలో కూడా బైరెడ్డి రాజశేఖరరెడ్డి తనపై నమ్మకంతో జడ్ పి టీ సి చేస్తే బాధ్యతగా, ఆయనకు విధేయుడుగా ఉంటూ పనిచేశానని అన్నారు. బైరెడ్డి కుటుంబం వెంటనే నా ప్రయాణం అన్నారు. నంద్యాల జిల్లా లో రైల్వే శాఖ ద్వారా అభివృద్ధికి ఎంపీ బైరెడ్డి శబారమ్మ సలహాలు, సూచనలతో పనిచేస్తాన్నన్నారు. తనకు కంగ్రాట్స్ చెప్పేందుకు వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులకు ధన్యవాదములు తెలుపుతున్నానని నాగేశ్వరావు చెప్పారు.

# వేంపెంట గ్రామంలో టిడిపి కార్యకర్త నులక.నాగేశ్వరావు మృతికి నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ నాయకులు

### ఆయన కుటుంబానికి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు తరపున 5వేలు ఆర్థిక సహాయం

**పాములపాడు మే 15 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త నులక.నాగేశ్వరావు మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ, సింగపూర్ టేకూరి.నాగేశ్వరావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబాన్ని ఓదార్చి, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున 5000/- రూపాయలు ఆర్థిక సాయం



అందించారు. ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్,మాజీ ఎంపీటీసీ శివకుమార్,సుబ్బారావు,రాజేష్,బోనపల్లె వినయ్,యువరాజు,వేమారెడ్డి,డీలర్ మధు,బోనాల భాస్కర్,నంబర్ లక్ష్మన్న,చంద్ర,నాగరాజు,చిన్నస్వామి ఆచారి,నాగేశ్వర నాయక్,నులక ప్రసాద్,జీవన్న,రత్నాకర్,మద్దూరు ప్రసాద్,జనసేన శేషు, మణిరాజు,సురేష్,తాటిపాటి నాయుడు,రాజా బాబు,సుందరాజు,ఎల్లసుబ్బడు,తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ ఫుట్ బాల్ కు భువనేశ్వరి,అనిత ల ఎంపిక

**కర్నూలు ప్రతినిధి మే 15(రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక బి కాంప్ లోని గవర్నమెంట్ మెన్ డిగ్రీ కాలేజీ లో లక్ష్య క్రీడాకారుల సెంటర్లో ప్రతినిత్యం ఫుట్బాల్ ను తర్ఫీదు పొందుతున్న క్లస్టర్ యూనివర్సిటీ విద్యార్థినిలు
బి.భువనేశ్వరి, %జీ% అనిత , ఈనెల 15వ తారీకు నుండి 22వ తారీకు వరకు నిజామాబాదులో జరగబోయే తెలంగాణ ఉమెన్స్ ఫుట్బాల్ లీగ్ పోటీ లకు ఎంపికైనారు ఈ ఎంపిక పట్ల క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్టర్ %ణతీ.ఎ% వెంకటేశ్వర్లు మాట్లాడుతూ



యూనివర్సిటీ కి చెందిన విద్యార్థులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నా ఈ క్రీడాకారులు చక్కటి ప్రతిభను కనబరచాలని ఆకాంక్షిస్తున్నాను అదేవిధంగా గవర్నమెంట్ మెన్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ %ణతీ% ఇంద్రా శాంతి గ మాట్లాడుటు ఫూట్ బాల్ శిక్షణ పొందుతూ వారు టోర్నమెంట్లకు ఎంపిక కావడం చాలా గొప్ప విషయం అని ఆమె కొనియాడారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ పిడి %%. శ్రీనివాస్ రెడ్డి , ఫుట్బాల్ కోచ్ కే బ్రహ్మ కుమార్ పాల్గొన్నారు

## సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**కర్నూలు ప్రతినిధి మే 15 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ నెల 17 కర్నూలు నగరానికి రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను గురువారం జాయింట్ కలెక్టర్ బి.నవ్య, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పరిశీలించారు. రైతు బజార్ పరిసరాల ప్రాంతాలు, సభ మైదాన ప్రాంగణాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.



## వెహికల్ డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్. డ్రంక్ అండ్ డ్రైవ్. - పిట్టాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఎ శ్రీనివాస్

**కాకినాడ ప్రతినిధి మే 15 రిపబ్లిక్**





**న్యూస్** ఈరోజు అనగా దివి 15.05.2025న ఉప్పాడ రోడ్ సెంటర్, పిఠాపురం టౌన్ లో సాయంత్రం 05:00%ూవీ% గంటల నుండి వాహన తనిఖీలు నిర్వహించడం అయింది. వెహికల్స్ డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్సులు మరియు వారి యొక్క వివరాలను పూర్తిగా సోదా చేసి మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడమైనది. డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లకు చాలానాలు విధించడం అయినది. ముఖ్యంగా వాహనదారులందరూ కూడా డ్రైవింగ్ లైసెన్సులు మరియు వెహికల్ ఇన్సూరెన్స్తో పాటుగా వెహికల్ సంబంధించిన అన్ని పత్రాలను కూడా కూడా ఉంచుకోవాలని, డ్రైవింగ్ రానీ, లైసెన్సు లేని వ్యక్తులకు వాహన యజమానులు వాహనాలను ఇచ్చిన ఎడల వారిపై కూడా జరిమానా విధించబడునని తెలియజేయడమైనది.

## జల్ జీవన్ మిషన్ ద్వారా త్రాగునీటికి శాశ్వత పరిష్కారం- ఎమ్మెల్యే

**ఆదోని, : ప్రతినిధి మే 15 రిపబ్లిక్ న్యూస్**
జల్ జీవన్ మిషన్ జెజెఎం పథకం ద్వారా త్రాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలియజేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ



ఆదోని మరియు మంత్రాలయం ప్రజలకు చాలా పెద్ద శుభవార్త అని తెలిపారు. ఎందుకంటే పులికనుమ ప్రాజెక్టు ద్వారా కేంద్ర ప్రభుత్వం జెజెఎం నిధుల ద్వారా దాదాపు 583 కోట్ల తో శాశ్వత త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. నేను ఎమ్మెల్యే అయిన తరవాత త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎంతో మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నాయకులను, నేతల్ని కలసి వినతి పత్రాలు అందజేటం ద్వారా ఈరోజు ఇంతటి పెద్ద భారీ ప్రాజెక్ట్ మన అదోనీ మరియు వెనుకబడ్డ ప్రాంతం మంత్రాలయం నియోజక వర్గానికి వచ్చిందని తెలిపారు.ఇప్పటికే దీనికి సంబంధించిన తొలి అడుగులు పూర్తీ అయ్యాయని తొందర్లోనేప్రతి గ్రామానికీ జెజెఎం కింద వాటర్ బ్యాంక్ మరియు తద్వారా ఇంటికికి కొళాయి ఇచ్చే మంచినీరు సరఫరా చేసి,నీటి కొరత అనేది కనబడకుండా చేస్తామని తెలియజేశారు.కర్నూలు జిల్లాలో నే ఇది అతిపెద్ద నీటి ప్రాజెక్టు గా ఉండబోతుందని 0.56 టిఎంసి ల నీటిని త్రాగునీటి కోరకు ఉపయోగించి ప్రజలకు అందిస్తామని అన్నారు. ఈ ప్రాజెక్టు ఆదోని కి ఇచ్చినందున ఎమ్మెల్యే పార్థసారథి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# 1 కోటి 62 లక్షల రూపాయలు LLC మెయింటెనెన్ చేసిన మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం మే 16(రిపబ్లిక్ న్యూస్):-
మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం బదినేహాల్ గ్రామం LLCమెయింటేనేన్స్ పనులకు ఈరోజు భూమి పూజ చేసిన మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. అనంతరం ఇంచార్జ మాట్లాడుతూ మన నియోజకవర్గం అభివృద్ధి లో భాగంగా %ూజ% పనులకు గాను కౌతాళం సెక్షన్ కు 32 లక్షలు, హల్వి సెక్షన్ కు 28 లక్షలు, కోసిగి సెక్షన్ కు 33.60 లక్షలు, పెద్దకడుబూర్ 34 లక్షలు, గంగవరం సెక్షన్ కు 34 లక్షలు శాంక్షన్ అయిందని,గత వైసీపీ వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల పాలనలో చెట్టును కాదు కదా మొక్కను కూడా ఎల్ఎల్సీలో పీకలేని పరిస్థితి.కానీ ఈరోజు ఇది



రైతుల ప్రభుత్వం కాబట్టి వాళ్ళ యొక్క స్థితిగతులను గుర్తించి తగిన అమౌంట్ ను చేయించాను అంటూ అలాగే మంత్రాలయ నియోజకవర్గ అభివృద్ధి కోసం నాబార్డ్ నుండి 5 కోట్లు %=ఉదీ% 5 కోట్లు %ూ జజ ా×చీజు% కు 29 కోట్లు, %ఎ% రోడ్స్ కు 15 కోట్ల రూపాయలను తీసుకొచ్చాం.ఈ ఐదు సంవత్సరాలలో మంత్రాలయం ఎవ్వరు చూడలేని అభివృద్ధి చేసి చూపిస్తానని ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మాట్లాడడం జరిగింది.అనువాల్ టు బాపూరం వరకు 29 కోట్లతో 16 కిలోమీటర్ల వరకు జరిగే టీఎస్ కాలువ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టీబీ.ఎల్ఎల్సి చైర్మన్ టిప్పు సుల్తాన్, తెలుగు యువత సతీష్ నాయుడు, సురేష్ నాయుడు ,అడివప్ప గౌడ్,రామలింగ,జనసేన రామాంజులు,కురువ వీరేష్,రాజానంద్,తిప్పలదొడ్డి మల్లయ్య, కురువ వీరేష్,బదినేహాలు వీరేష్ నరసింహులు, జనసేన చిన్న, బిజెపి రాము, ఏరిగేరి గిడ్డయ్య, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఈనెల 17నుంచి విద్యార్థులకు పినాక ఉచిత శిక్షణ తరగతులు

**కర్నూలు ప్రతినిధి మే 15( రిపబ్లిక్ న్యూస్)**
పినాక ప్రజా సాధికార ట్రస్టు మరియు హైదరాబాద్ ఇన్కమ్ టాక్స్ అడిషనల్ కమిషనర్ బి.యాదగిరి, అమిలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని శ్రీలక్ష్మీ హైస్కూల్ లో ఈ నెల 17నుంచి మొదలయ్యే స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పినాక కోర్స్ డైరెక్టర్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ కోరారు.
కర్నూలు నగరంలోని స్థానిక సీక్యాంపులో గల టీజీవి కళాక్షేత్రంలో పినాక ఉచిత శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమిలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, రాయలసీమ




విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా కర్నూలు నగరంలో పినాక ప్రజా సాధికార ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, గ్రూప్స్, సివిల్స్ గైడెన్స్ కోర్సును ఈ సంవత్సరం కర్నూలు నగరంలోని మున్సిపల్ ఆఫీస్ వద్ద ఎన్,ఆర్ పేటలో గల శ్రీలక్ష్మి హైస్కూల్ లో నిర్వహిస్తున్నామని విద్యార్థులకు ఉచితంగా కోర్సుతో పాటు ఉచితంగా కోర్స్ మెటీరియల్, మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం, అమ్మాయిలకు ఉచిత హాస్టల్ వసతి ఏర్పాటు చేసామని అడ్మిషన్ల కోసం కోర్స్ డైరెక్టర్ రాయలసీమ రవికుమార్ సెల్:9177764147,9640969891 నెంబర్లను సంప్రదించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కురువ,మదాసి/మదారి కురువ సంఘాల నాయకులు కె.రామకృష్ణ,ఈశ్వరయ్య,కె.సి నాగన్న, డాక్టర్ మద్దిలేటి,పాల సుంకన్న,ఎల్లప్ప, మహేంద్ర,కురువలాలు,కల్లూరు శివ,కురువ రమణ,శివనారాయణ,పిట్టల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పారిశుద్ధ్యం పడకేసింది

**ప్రభుత్వం జోక్యం చేసుకొని నగరంలో పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలి. -చెత్తనురోడ్ల పైనా..కేసి కెనాల్లో వేస్తున్న ప్రజలు.**



**కర్నూలు ప్రతినిధి మే 15రిపబ్లిక్ న్యూస్**
సకాలంలో ఇంటింటికి తిరిగి చెత్త సేకరించడంలో నిర్లక్ష్యంజరుగుతోంది,రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, స్థానిక కాలనీల ప్రతినిధులు ఎస్. రమణ గౌడ్, ఎస్.సుధాకర్ కోరారు. గురువారం స్థానికులతో కలిసి పి పి ఎస్ ఎస్ ప్రతినిధి బృందం భాస్కర్ నగర్,గిఫ్సన్ కాలనీ,బంగారు పేట ప్రాంతాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నియమించిన కాంట్రాక్టర్ రుణాలు చెల్లించనందున చెత్త సేకరించే 90 మినీ వాహనాలను ఆర్థిక సంస్థలు సీజ్ చేశారని అన్నారు. దీనికి తోడు మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుద్ధ సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదు. ప్రజారోగ్య శాఖ అధికారి ఆఫీసుకే పరిమితం అయ్యారు. కొంతమంది క్రింది స్థాయి అధికారులకు ప్రజలంటే గౌరవం లేదు ప్రభుత్వమంటే భయంలేదని విమర్శించారు. పారిశుద్ధ్య సమస్యపై ఫిర్యాదు చేసిన వారిని కిందిస్థాయి అధికారులు కొందరు బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు సకాలంలో చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదన్నారు. ఈ లోపం వల్ల ఖాళీ ప్లాట్ లలో,



రోడ్లపైన, కేసి కెనాల్ లో చెత్త వేస్తున్నారని తెలిపారు. దీనివల్ల దుర్వాసనతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని పెరిగిన జనాభా అనుగుణంగా చెత్త సేకరించే వాహనాలు, పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి.. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. పారిశుద్ధ్యం పట్ల ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## జాతీయ క్రీడా పోటీలకు క్లస్టర్ విద్యార్థులు



**కర్నూలు ప్రతినిధి మే 15 (రిపబ్లిక్ న్యూస్)**
క్లస్టర్ యూనివర్సిటీ పరిధి లోని ప్రభుత్వ మెన్ డిగ్రీ కళాశాల స్టేడియంలోని లక్ష్యా సెంటర్ లో శిక్షణ తీసుకుంటున్న ఫుట్బాల్ క్రీడాకారులు కుమారి మద్దూరు రేణుక (బిఎ) మరియు కుమారి బోయ శ్రీ లక్ష్మి (బి.కామ్.) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీచ్ సాకర్ టీంలో ఎంపికై డియూ డామన్లో జరిగే ఖేలో ఇండియా జాతీయ క్రీడలలో పాల్గొనుటకు వెళ్తున్న క్రీడాకారులను క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ఇందిరా శాంతి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీ వై. శ్రీనివాస రెడ్డి , కోచ్ కె. బ్రహ్మ కుమార్ అభినందించారు. జాతీయ క్రీడలలో మంచి ప్రతిభ కనపరచి కర్నూల్ జిల్లా, మన ఆంధ్ర ప్రదేశ్ కు ట్రోఫీ తీసుకు వస్తే మంచి ప్రోత్సహాయం చేస్తానని %KDFA% ప్రెసిడెంట్ ముప్పు రాజా శేఖర్ తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ప్రతినిధి మే 15(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సాయంకాలం ఈ నెల 17 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో సీ క్యాంప్ రైతు బజార్, ప్రజా వేదిక కు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా సి క్యాంప్ లో ఉన్న రైతు బజారు లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.. ప్రతి షాప్ వద్ద బిన్ లను చేయాలని,



నంబర్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అదే.విధంగా పైన గ్రీన్ షెడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పనులు త్వరితగతిన చేయాలని, ఎప్పటికపుడు పనులు ఎంతవరకు పూర్తయ్యాయని అప్డేట్ ఇస్తూ ఉండాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.. మార్కెట్ లోపల, బయట పరిసరాలు , టాయిలెట్ లు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.. అనంతరం ధనలక్ష్మి నగర్ లో స్వచ్ఛ ఆంధ్ర పార్క్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న సందర్భంగా అక్కడ కోడ్ ఏర్పాట్లను పరిశీలించారు..పార్కు లో ప్లాంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అటవీశాఖ అధికారిని ఆదేశించారు.. పార్కు సుందరీకరణ వివరాలను తెలియజేసే విధంగా ఫ్లెక్సీను రూపొందించాలన్నారు. అనంతరం కేంద్రీయ విద్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ప్రజావేదిక ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.. బందోబస్తు, పార్కింగ్, వేదిక తదితర ఏర్పాట్లపై ఎస్పీ, సి ఎం కార్యాలయ అధికారులతో కలిసి చర్చించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆంధ్రప్రదేశ్ రైతు బజార్ సీఈవో మాధవి లత, మార్కెటింగ్ కమిషనర్ అండ్ డైరెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ కుమార్,కర్నూలు ఆర్డీవో సందీప్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి,జిల్లా అధికారులు, నాయకులు తిక్కారెడ్డి పాల్గొన్నారు.అంతకుముందు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎస్పీ తో కలిసి కలెక్టర్ ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ ను పరిశీలించారు.. ఎయిర్పోర్ట్ లో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు.

# కోర్టు ఆర్డర్ ను అమలు చేయాలి.

## 2021లో నిలుపుదల చేసిన కాంట్రాక్టు ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి.

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 15,రిపబ్లిక్ న్యూస్**

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి నందు ఎఫ్ ఎన్ ఓ, ఎంఎన్ఓ, ఎలక్ట్రిషన్, ఫిట్టర్, ప్లంబర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి సెక్షన్స్ లో పనిచేసే కాంట్రాక్ట్ సిబ్బంది 2021 వరకు నక్షత్ర ఏజెన్సీ అనే కాంట్రాక్టు సంస్థ ద్వారా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో విధులు నిర్వహించేవారు. వీరిని 2021లో అర్థం తరంగా తొలగించారు. అనంతరం వీరు ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ముందు శిబిరం వేసుకుని పోరాటం చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. గౌరవ హైకోర్టు వారు ఈరోజు వీరిని విధుల్లోకి తీసుకోవాలని ఉత్తరవులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు కాపీని తీసుకుని సిఐటియు నాయకత్వం ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులందరూ కలిసి ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ విటల్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ మేడిశెట్టి



వెంకటరమణలు మాట్లాడుతూ హైకోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దాదాపు నాలుగేళ్ల కాలం నుంచి ఈ ఉద్యోగులందరూ ఉద్యోగాలు లేకుండా రోడ్డుపై ఉన్నారని కోర్టు ఆర్డర్ నైనా పరిగణలోకి తీసుకుని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. విధుల్లోకి తీసుకుని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించడానికి వీరిని ఉపయోగించాలని కోరారు. ఇప్పటికే ఆసుపత్రిలో ఈ ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉందని వీరిని విధుల్లోకి తీసుకుంటే రోగులకు మరిన్ని సేవలు అందుతాయని అన్నారు. విధుల్లోకి తీసుకునే అంతవరకు పోరాటం మాత్రం కొనసాగుతుందని తెలియజేశారు. వినతి పత్రం తీసుకున్న సూపర్డెంట్ డాక్టర్ విటల్ మాట్లాడుతూ కోర్ట్ ఆర్డర్ కాపీ మాకు కూడా అందిందని మీరు ఇచ్చేటటువంటి వినతి పత్రాన్ని డిఎంఏ వారికి పంపిస్తామని వారి నుంచి ఏ విధమైన డైరెక్షన్స్ వస్తే దానికి అనుగుణంగా మేము వీరిని విధుల్లోకి తీసుకోవడానికి చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఉద్యోగులందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడు, పిడుగు గంగాధర రావు,దయానంద్,దుర్గ లక్ష్మి,అరుణ, వసంత,గోవిందు,భవాని,రాజు తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరధుడు సర్ ఆర్థర్ కాటన్ - డాక్టర్ చప్పిడి

**కాకినాడ ప్రతినిధి మే 15, రిపబ్లిక్ న్యూస్**



ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలకు ఆరాధ్యుడు సర్ ఆర్థర్ కాటన్ అని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు పెనుగుదురు బ్రిడ్జి వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మ రామ్ అధ్యక్షులు తెలగాని వీరభద్రరావు అధ్యక్షతన సర్ కాటన్ జయంతి వేడుక నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల ఆ రాజులు మన ప్రాంత రైతులందరికీ దైవ సమానులు ఈరోజు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే మన తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో అత్యున్నత స్థానంలో ఉన్నాయి అంటే అది వారి చలువ ఎందుకంటే 18వ శతాబ్దంలోనే మన స్థితిగతులను అవగాహన చేసుకుని మనకి చాలా మంచిదని ఆ రోజున ఊహించి ధవళేశ్వరం విజ్జేశ్వరం వద్ద భారీ ఆనకట్ట కట్టడం జరిగింది, అలాగే కృష్ణా నదిపై కట్టిన ఆనకట్ట పై కూడా ఆయన పాత్ర ఎంతో ఉంది. బ్రిటిష్ ఆర్మీలో ఉంటూ నీటిపారుదల ఇంజనీరుగా అనేక సేవలందించి 1899లో అయినా పరమపదించారు సుమారు 96 ఏళ్ల పాటు అయినా జీవించారు.మనం ఈరోజు సుభిక్షంగా ఉన్నామంటే సర్దార్ కాటన్ వల్లే అని చెప్పారు కార్యక్రమంలో దక్షిణ భారత మల్టిపుల్ కౌన్సిల్ ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు ఆయన ఎప్పుడూ చిరస్మరణీయుడు అని తెలియజేశారు జిల్లా క్యాబినెట్ కోశాధికారి కిరణ్ కుమార్ జనసేన నాయకులు గంటా నాని తదితర సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు

# పేదలకు కళ్ళజోళ్ళు దుస్తులు పంపిణీ




**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 15, (రిపబ్లిక్ న్యూస్)** రామారావు పేటలో ఉన్న లయన్స్ క్లబ్ హాలులో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన 85 మంది పేదలకు కళ్ళజోళ్ళు, దుస్తులను ట్రస్ట్ కార్యదర్శి ఎన్ కళ్యాణి, ప్రసాద్ దంపతులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు బాదం బాలకృష్ణ మాట్లాడుతూ రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థుల ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. గురువారం సుమారు 85 మందికి కళ్ళజోళ్ళు, దుస్తులను పంపిణీ చేసామని బాదం చెప్పారు. ఇటువంటి సేవలకు దాతలు, ప్రజలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి డివిఆర్ జగన్నాధ రావు, సీమకుర్తి పాపారావు, చరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 1000 లీటర్ల బెల్లం పట్టుకున్న కొత్తపల్లి ఎస్సై వెంకటేష్





**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 15,రిపబ్లిక్ న్యూస్** రమణక్కపేట. గ్రామపంచాయతీ చివర్లో అనుసూర్ శీను అనే అతను సారా కాస్తున్నాడని తెలుసుకొని వెళ్ళగా అక్కడ 1000 లీటర్ల బెల్లం ఊటను స్వాధీనం చేసుకుని నాశనం చేయడమైనది, సారా తయారీకి ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనది.

# జగిత్యాలలో యావర్ రోడ్డును విస్తరించాలి

## - కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసిన బీజేపీ నేతలు.

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 15 (రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని యావర్ రోడ్డు విస్తరించాలని కోరుతూ జగిత్యాల బిజెపి నేతలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. గురువారం బిజెపి రాష్ట్ర నాయకుడు ముదిగంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల బీజేపీ నేతలు హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వివిధ సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని యావర్ రోడ్డు అత్యంత ఇరుకుగా ఉండి, అనేక ప్రమాదాలకు కారణమవుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి నాయకుడు, ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల సమయంలో యావర్ రోడ్ విస్తరణ అంశాన్ని లేవనెత్తి,ప్రయోజనాలు పొందుతున్నారు తప్ప, ఏ ఒక్క నాయకుడు కూడా రోడ్డు విస్తరణ పై దృష్టి సారించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యావర్ రోడ్ విస్తరణ కోసం కేంద్ర మంత్రి చొరవచూపి సమస్యను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కిషన్ రెడ్డి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు సిపెల్లి రవీందర్, లింగంపేట శ్రీనివాస్, ఆంకార్ సుధాకర్, చంద్రశేఖర రావు, కిషోర్ సింగ్ తదితరులు ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీ మండల కార్యవర్గ నియామకం





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 15 ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎండపల్లి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా రాయంచు సదాశివ్, ఉపాధ్యక్షులు గా సముద్రాల రమేష్ గుప్తా, రాయంచు విజయ, ప్రధాన కార్యదర్శిగా పెసరు స్వామి, కార్యనిర్వాహక కార్యదర్శులు గా గర్వందుల మల్లేశం, గోల్లే రాజయ్య, పెసరు కవిత, పెసరు రాజయ్య, మడప సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ కార్యవర్గ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా పెద్దపెల్లి సత్యనారాయణ,అక్కపాక తిరుపతి ,ఓరుగంటి భార్గవ్ రాం, బత్తుల ప్రదీప్, బానోతు రాజేష్ లు పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సదాశివ్ ను శాలువాతో సత్కరించారు.రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని రాయించు సదాశివ్ పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

## జిల్లా టిడిపి నేతలకు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి విజ్ఞప్తి

**కర్నూలు, ప్రతినిధి మే 15(రిపబ్లిక్ న్యూస్)**

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొను నిమిత్తం ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు ఈ నెల తేది 17-05-2025న శనివారం విచ్చేయుచున్నారనీ, వారి పర్యటన కార్యక్రమాలను విజయవంతం చేయవలసినదిగా ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు, అలాగే బి.జె.పి. జనసేన నాయకులకు, కార్యకర్తలకు కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ తో కలిసి ఈ రోజు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు కర్నూలు జిల్లాకు ఇప్పటికే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకొని రావడం జరిగిందనీ, జిల్లాపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించి




జిల్లాలో సాగు, త్రాగు నీటి సమస్య, పరిశ్రమల స్థాపనకు వారు ఎనలేని కృషిచేస్తున్నారనీ, ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గములలో అభివృద్ధి సమానంగా చేయాలన్న ఉద్దేశంతో 17వ తేదీన పాణ్యం నియోజకవర్గంలో వారి పర్యటనా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారనీ, ఇందులో భాగంగా రైతు బజారు సందర్శన, ప్రజావేదిక సభ ఉంటుందనీ తెలిపారు. ప్రజావేదిక నిర్వహించడం, తద్వారా నిరుపేద కుటుంబాలను వృద్ధిలోకి తీసుకొని రావడానికై వారు తలపెట్టిన పి.4, బంగారు కుటుంభం గా మార్చాలన్న ఉద్దేశంతో తలపెట్టిన కార్యక్రమమని తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి అధికారంలో ఉండగా రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారనీ, వారుఅధికారంలో ఉండగా కర్నూలు జిల్లా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదనీ తెలియజేశారు. అందువల్లనే రాష్ట్రంలో వై.యస్.ఆర్.సి.పి.కి కనీసం ప్రతిపక్ష స్థానం కూడా రాకుండా కూటమి పార్టీలకు 164 సీట్లను గెలిపించి వై.సి.పి.జగన్ కు బుద్ధి చెప్పారని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో ఇప్పటికే కొన్నింటిని శ్రీ ఎరా చంద్రబాబునాయుడు అమలు చేశారనీ, వచ్చే జూన్ 12న మరికొన్ని పథకాలు ముఖ్యంగా తల్లికి వందనం కింద చదువుకుంటున్న ప్రతి విధ్యార్థి తల్లి అకౌంటులో ప్రకటించిన మేరకు మొత్తాన్ని జమచేయడం, అలాగే రైతు, రైతుబంధ్ పథకాలకు నిధులు విడుదల, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి వాటిని కూడా అమలుచేయబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్ర, యస్. ముంతాజ్, జె.పుల్లయ్య, కె.మహేష్ గౌడ్, సత్రం రామక్రిష్ణుడు, హనుమంతరావుచౌదరి, షేక్షావలి, బెత క్రిష్ణుడు, నందిమధు, మోదలగు వారు పాల్గొన్నారు

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

## ప్రభుత్వ ఆసుపత్రికి నిధుల కొరత రాకుండా చూస్తా

## నంద్యాల మెడికల్ కళాశాల ఆవరణలో సూపర్ స్పెషాలిటీ విభాగం ఏర్పాటు చర్యలు.

**నంద్యాల, మే 15, రిపబ్లిక్ న్యూస్ ::**

నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తామని, 600 పడకలకు ఏర్పాటు చేస్తామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం సాయంత్రం నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రతి పేసెంట్ ను కర్నూలు జిజి హెచ్ కు



రెఫర్ చేయవద్దని ఆసుపత్రి సూపరేంటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరీ కి ఎంపీ సూచించారు. గుండె సంబంధిత వ్యాధులు, కాన్సర్ , తదితర రోగులకు ఇక్కడే మంచి వైద్యం అందాలని చెప్పారు. ప్రతి పరీక్షలు ఆసుపత్రిలోనే చేయాలని, బయటకు వ్రాయవద్దన్నారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్య మెరుగుదలకు, ఆసుపత్రి కి వచ్చిన మహిళలు కు విశ్రాంతి తీసుకునేందుకు నూతన గది నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుందాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. ఎంపీ వెంట ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏ డి మస్తాన్, డాక్టర్ సలీమున్నిసా, సెంట్రల్ సివిల్ సప్లయ్ మెంబర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి,, జోనల్ రైల్వే వినియోగదారుల కన్సలెంట్ కమిటీ మెంబెర్ వెంకటరంగయ్య, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 15 ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాదం నాగరాజు ( ప్రైవేట్ విద్యుత్ హెల్పర్ ) విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు. కాగా గురువారం మండలానికి చెందిన అఖిల భారత యాదవ మహాసభ మండల నాయకులు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని, అలాగే మృతుని కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన



కార్యదర్శి ధనరేకుల సంతోష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, కార్యవర్గ సభ్యులు బండారి వెంకటేష్, మండల శాఖ అధ్యక్షుడు సంగ గంగారాజం, జిల్లా యూత్ అధ్యక్షులు రేబ్బటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి మహేష్, ప్రధాన కార్యదర్శి ఎట్టెం మల్లేష్ ,బైరి రవికుమార్, రాజ్ కుమార్, మాదం గంగాధర్, రోడ్డ శీను, వంగ అశోక్, సతీష్, పోతర్ల ప్రవీణ్, పంచతి మల్లయ్య, తొట్ల మహేందర్,ఆదరి రాజేందర్, మామిడి తిరుపతి, రాజలింగం, మాదం రాజేందర్, రాజు గణేష్ , అంజయ్య, హరీష్. జాల మల్లేష్, దానవేని మధు, రాజేందర్, అశోక్, నర్సయ్య, మల్లేష్, రాజం నరేష్, రాజన్న, శ్రీశైల మల్లేష్, తోట్ల నరేష్, కాగు రాజ మల్లయ్య, బజారి రాజు, దండిక రాకేష్ దండిక రాజన్న,మేకల రాజేష్, ముక్కర మహేష్, గుయ్య మల్లేష్, యాదవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మలి పెళ్లికి వెళ్తుండగా ..

## - రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి - మరో ముగ్గురికి గాయాలు





**మహానంది, మే 15,( రిపబ్లిక్ న్యూస్):**

మహానంది మండలం పరిధిలోని బోయిలకుంట్ల మెట్ట వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. బనగానపల్లె మండలం బీరువోలు గ్రామానికి చెందిన తలారి వేణు(18), మధు కృష్ణ మోటార్ సైకిల్ పై గాజులపల్లె గ్రామంలోని వారి కుటుంబ సభ్యుల మలిపెళ్ళికి వెళ్తుండగా శిరివెళ్ల మండలం గంగవరం గ్రామానికి చెందిన తెలుగు రమణ, బాలు బైకుపై గాజులపల్లె వైపు నుంచి గంగవరం గ్రామానికి వెళుతుండగా రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో బీరవోలు గ్రామానికి చెందిన తలారి వేణు మృతి చెందాడు. గంగవరం గ్రామానికి చెందిన రమణ, బాలు ఇద్దరికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న రోడ్ సేఫ్టీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి వెంటనే సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ముష్కరుల హతం



శ్రీనగర్, **మే 15,( రిపబ్లిక్ న్యూస్):** జమ్మూకశ్మీర్ అవంతిపొరాలో ఎన్‌కౌంటర్ జరిగింది. నాదర్, ట్రాల్ ప్రాంతాల్లో భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగింది. అటవీప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో భద్రతాబలగాలు రంగంలోకి దిగాయి. ఈ నేపథ్యంలోగురువారం ఉదయం భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్‌కు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు హతం చేశాయి. కాగా జమ్మూకశ్మీర్‌లో గడిచిన 48 గంటల్లో ఇది రెండో ఎన్‌కౌంటర్. జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న అనుమానంతో భద్రతాబలగాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. అటవీప్రాంతాల్లో అణువణువు జల్లెడపడుతున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. పహల్గాం నిందితులు, ఉగ్రవాదులను భద్రతాబలగాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఆ వేటలో భాగంగానే ఎన్‌కౌంటర్లు జరుగు తున్నాయి. కొన్ని కొత్త ప్రదేశాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. పాకిస్థాన్ నుంచి వచ్చిన చొరబాటు- ఉగ్రవాదులను మట్టుబెడుతున్నాయి. గురువారం ఉదయం టెర్రరిస్టుల కోసం గాలించగా నాదర్ , ట్రాల్ ప్రాంతాల్లో తారసపడ్డారు. భద్రతా బలగాలను చూసిన వెంటనే ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. వెంటనే భద్రతాబలగాలు కూడా ప్రతిగా కాల్పులు జరుపుతున్నాయి. అయితే ఈ కాల్పుల్లో ఓ ఉగ్రవాది మరణించినట్లు- సమాచారం. మరో ముగ్గురు నలుగురు ఉగ్రవాదులు ఉండవచ్చనే అనుమానాలు ఉన్నాయి. అవంతిపొరాలో ఎదురుకాల్పులపై కేంద్ర హోంశాఖ, రక్షణ శాఖ ఆరా తీసింది. రెండు రోజుల క్రితం కూడా షోపియాన్ ప్రాంతంలో జిన్‌పాథర్ కెల్లర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆపరేషన్ కెల్లార్ పేరుతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాదులు హతమవడంతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేస్తున్నారు. అంతేకాకుండా మందుగుండు సామాగ్రిని కూడా భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తానికి పహల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను పట్టు-కోవాలనే సంకల్పంతో భద్రతాబలగాలు ముందుకు సాగుతున్నాయి.

# అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

## ఆ భయంతోనే కులగణనకు మోడీ అంగీకారం -బీహార్‌పర్యటనలో రాహుల్ విమర్శలు

పాట్నా, **మే 15,( రిపబ్లిక్ న్యూస్):**

దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ- విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు- కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న




నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ- ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ- గేటు- బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు.

# ముందు వెళ్లి క్షమాపణలు చెప్పండి

## కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు -మధ్యప్రదేశ్ మంత్రికి సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ, **మే 15,( రిపబ్లిక్ న్యూస్):**

సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ముందుగా క్షమాపణలు చెప్పాలని మధ్యప్రదేశ్ మంత్రిని సుప్రీం ఆదేశించింది.ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పండి. ఇలాంటి అంశాల్లో కాస్త సున్నితంగా వ్యవహరించండని ఆగ్రహం వ్యక్తంచేసింది.పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. హైకోర్టు ఆదేశాల మేరకు ఆయనపై కేసు కూడా నమోదైంది. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. హైకోర్టు ఆదేశాలపై ఆయన అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంత్రి పిటిషన్‌ను శుక్రవారం విచారించేందుకు కోర్టు అంగీకరించింది. అంతేగాకుండా ఆయన తీరును తప్పుపట్టింది.



ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలను వెల్లడించిన కర్నల్ ఖురేషీని ఉద్దేశిస్తూ ఆమెను 'ఉగ్రవాదుల సోదరి' అని విజయ్ షా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఇదికాస్త తీవ్ర దుమారం రేగడంతో మంత్రి వ్యాఖ్యలను హైకోర్టు బుధవారం సుమోటోగా తీసుకుంది. శత్రుత్వం, విద్వేషాన్ని ప్రోత్సహించినందుకు ఆయనపై ఎఫ్‌ఐఆర్‌ను నమోదు చేయాలని జస్టిస్ అతుల్ శ్రీధరణ్, జస్టిస్ అనురాధా శుక్లాలతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి తమకు నివేదించాలని రాష్ట్ర డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ... దేశంలో ఇంకా సమగ్రత, క్రమశిక్షణ, త్యాగం, నిస్వార్థం, గౌరవం, అజేయమైన ధైర్యం నిండి ఉన్న సంస్థ ఒక్క సైన్యం మాత్రమేనని పేర్కొన్నారు. అటు జాతీయ మహిళా కమిషన్ కూడా మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మహిళలపై ఇటు-వంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొంది. మంత్రి చేసిన వ్యాఖ్యలపై భాజపా సీనియర్ నాయకుడు ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. విజయ్ షాను 'మూర్ఖుడు' అని ఆయన సంబోధించారు. మరోవైపు విజయ్ షాపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.

# లభ్యం కాని మాజీమంత్రి కాకాణి ఆచూకీ

## రెండు నెలలుగా ముమ్మరంగా గాలింపు

నెల్లూరు, **మే 15,( రిపబ్లిక్ న్యూస్):**

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు. క్వార్ట్జ్ కేసులో రెండు నెలలుగా కాకాణి తప్పించుకుని తిరుగుతున్నారు. దీంతో హైదరాబాద్, బెంగళూర్‌లో నెల్లూరు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాకాణి బంధువుల ఇళ్లు, ఫాంహౌజ్‌లలో గాలిస్తున్నారు. మరోవైపు క్వార్ట్జ్ కేసులో మరో 12 మందికి పోలీసులు నోటీ-సులు ఇచ్చారు. క్వార్ట్జ్ కేసులో మాజీ మంత్రి కాకాణి ఏ4గా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి గతంలో హైకోర్టును ఆశ్రయించి బెయిల్ పొందే ప్రయత్నాలు చేశారు. అయితే ఆ ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. దాంతో రెండు నెలలుగా మాజీ మంత్రి పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నారు. హైదరాబాద్‌లో కొద్దిరోజులు, బెంగళూర్‌లో కొన్నాళ్లు ఉంటూ పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నట్లు- తెలుస్తోంది. కనీసం ఇంట్లో వాళ్లకు కూడా వాట్సప్ కాల్ మాట్లాడనట్లు- సమాచారం. నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాస్ నేతృత్వంలో రెండు పోలీసు బృందాలు బెంగళూరులో పెద్ద ఎత్తున్న విస్తృతంగా జల్లెడపడుతున్నాయి. రి-టైర్డ్ ఐఆర్ఎస్ అధికారికి సంబంధించిన ఇళ్లల్లోనే కొంతకాలం వరకు తలదాచుకున్నట్లు- సమాచారం. దీంతో పోలీసులు అక్కడ కూడా తనిఖీలు చేపట్టారు. బెంగళూరులోని కాకాణి స్నేహితులు, బంధువులకు సంబంధించిన ఇళ్లు, ఫాంహౌజ్‌లు, గెస్ట్‌హౌజ్‌లలో కూడా పోలీసులు జల్లెపడుతున్నారు. కాకాణి కోసం గాలింపు ముమ్మరం చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో కూడా రెండు పోలీసు బృందాలు కాకాణి కోసం ముమ్మరంగా గాలిస్తున్నాయి. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ సాగిస్తున్నారు. ఈ క్రమంలో సుప్రజ అనే మహిళ అకౌంట్‌లోకి భారీ ఎత్తున కోట్లాది రూపాయలు ట్రాన్సాక్షన్స్ జరిగినట్లు- గుర్తించారు. ఆమె ఇంటికి కూడా పోలీసులు వెళ్లి నోటీ-సులు ఇచ్చేందుకు ప్రయత్నించారు. అయితే ఆమె నోటీ-సులు తీసుకోకపోవడంతో ఇంటి గోడకు నోటీ-సులు అంటించారు. అలాగే ఈ కేసులో 12



మందిని పోలీసులు గుర్తించారు. అందులో కాకాణి అల్లుడు కూడా ఉన్నారు. వీరందరికీ నోటీ-సులు ఇచ్చేందుకు వెళ్లగా.. వారు లేకపోవడంతో ఇంటి గోడలకు నోటీ-సులు అంటించి వస్తున్నారు. రెండు మూడు సార్లు నోటీ-సులు ఇచ్చాక వారు స్పందించకపోతే వారందరినీ కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం క్వార్ట్జ్ కేసు విచారణ చాలా వేగవంతంగా సాగుతోంది. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో పోలీసులు బృందాలు యాక్టివ్‌గా పనిచేస్తూ గతంలో కంటే కూడా గాలింపును ముమ్మరం చేశాయి. ఏ క్షణమైనా కాకాణి గోవర్ధన్‌ను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్లు- ప్రచారం జరుగుతోంది.

# ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే

## అప్పడే సింధూజలాల గురించి ఆలోచిస్తాం - విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, **మే 15,( రిపబ్లిక్ న్యూస్):** ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత్‌కు అంతర్జాతీయ సమాజం నుంచి మంచి మద్దతు లభిస్తుందని భారత విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, భారతదేశం సింధు జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్ణయంపై మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేసే వరకూ ఈ ఒప్పందం నిలిపివేయబడుతుందన్నారు. ఈ క్రమంలో కశ్మీర్‌పై చర్చించాల్సిన ఒకే ఒక అంశం ఉందన్నారు. అది పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడం. దీని గురించి చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు.
కశ్మీర్ సమస్యపై ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో మూడో దేశం జోక్యం అవసరం లేదని, ఇది భారత్-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక అంశమని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు కేంద్రమంత్రి చెప్పారు. పాకిస్థాన్ సైన్యాన్ని కాకుండా,ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని ముందే హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ, పాకిస్థాన్ ఈ సలహాను పట్టించుకోలేదన్నారు. భారతదేశంపై చేసిన దాడికి మా సైన్యం గట్టి ప్రతీకారం తీర్చుకుందన్నారు. శాటిలైట్ చిత్రాలు ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు జరిగిన భారీ నష్టాన్ని, భారతదేశానికి అతి తక్కువ నష్టాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని జైశంకర్ గుర్తు చేశారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తీవ్రవాద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థను నిషేధించాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ డిమాండ్ చేసింది. ఈ సంస్థకు వ్యతిరేకంగా ఆధారాలను సమర్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. జైశంకర్ ఈ విషయంపై మాట్లాడుతూ పహల్గామ్ దాడిలో దోషులకు కఠిన శిక్ష విధించాలని ఐక్యరాజ్య సమితి సభ్యులు స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత్‌కు అంతర్జాతీయ మద్దతు లభిస్తోందన్నారు. భారత్ దాడి తర్వాత పాకిస్థాన్ కూడా చైనా డ్రోన్‌లను ఉపయోగించినట్లు- జైశంకర్ వ్యాఖ్యానించారు. ప్రపంచం ఈ దాడిని చూసిందని అన్నారు.

## అవుకులో జన సంద్రోహం

# మధ్య నూతన రథోత్సవం



**అవుకు మే,15 రిపబ్లిక్ న్యూస్** అవుకు మండలంలో గురువారం నాడు శ్రీ భూ లక్ష్మీ సమేత చెన్నకేశవ స్వామి రథోత్సవ కార్యక్రమం ఆశేష జనవాహిని మధ్య కనుల పండుగ జరిగింది అర్చకులు విశేష పూజలు నిర్వహించి రథోత్సవ కార్యక్రమం మొదలుపెట్టారు అవుకు మండల వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు గౌరవనీయులైనచల్లా విగ్నేశ్వర్ రెడ్డి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు మేళ తాళాల నడుమ డప్పు చప్పులతో బాజా భజంత్రీల నడుమ రథోత్సవ కార్యక్రమం సాగింది రథోత్సవంలో భక్తులు భారీగా పాల్గొని నూతన రతాన్ని లాగడానికి ముందుకు వచ్చారు రథం ముందుకు సాగుతున్న సమయంలో జై చెన్నకేశవ జై జై చెన్నకేశవ అంటు స్వామి నామా స్మరణంతో పురవీధులు మారు మోగాయి రథం ముందుకు సాగినంతసేపు భక్తులు భక్తి పరవశంతో మునిగిపోయారు భక్తులు స్వామివారిని దర్శించుకుని రథచక్రాల వద్ద టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు రథోత్సవం కు పండితులతో యజ్ఞ హొమాలు నిర్వహించారు అలాగే ప్రత్యేకంగా కేరళ డబ్బులు సాంస్కృతిక కార్యక్రమాలతో స్వామివారి పుష్పాలంకరణ దీపాలంకరణతో కోలాహలంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని తిలకించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవుకు ఎస్పై రాజారెడ్డి బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అవుకు మండలం ముఖ్య నాయకులు చల్లా విజ్ఞేశ్వర రెడ్డి గ్రామ ప్రజలుకార్యకర్తలు చల్లా అభిమానులు పాల్గొన్నారు

# సేంద్రియ ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్

## - రసాయనిక ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి
## - వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ వి. జయలక్ష్మి




**మహానంది, మే 15, (రిపబ్లిక్ న్యూస్):**

సేంద్రియ పద్ధతుల ద్వారా సాగుచేసిన పంటల ఉత్పత్తికి మార్కెట్లో మంచి ఆదరణ ఉంటుందని మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ వి. జయలక్ష్మి తెలిపారు. మహానంది వ్యవసాయ కళాశాలలో గురువారం గోస్పాడు మండలానికి చెందిన ఎస్సీ రైతులతో సేంద్రియ పద్ధతుల ద్వారా వరి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరి పంట సాగులో సేంద్రీయ పద్ధతులు పాటించడం ద్వారా వచ్చే ఫలితాల గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి జయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో రసాయనిక ఎరువులు అధికంగా వాడుతున్నారని చెప్పారు. అయితే రసాయనిక ఎరువులు అధికంగా వాడడం ద్వారా పంటలకు మేలు చేయకపోగా పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. వరి సాగులో మెలకువలు పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చు అన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన పంటలకు మార్కెట్లో మంచి ఆదరణ ఉందన్నారు. రసాయనిక ఎరువులు వాడటం తగ్గించడం ద్వారా సేంద్రియ ఎరువులు అధికంగా వినియోగిస్తే భూసారం పెరుగుతుందని, తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు వానపాము ఎరువులతో పాటు, పచ్చి రొట్ట ఎరువులైన జీలుగ, తదితర జీవన ఎరువులను ఉచితంగా పంపిణీ చేశారు కార్యక్రమంలో డాక్టర్ గీతా శిరీష, వ్యవసాయ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆనంద్ దేవరకొండ కొత్త సినిమాకు క్లాప్ కొట్టిన రష్మిక



యువతలో మంచి ఆదరణ పొందిన 'బేబీ' చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంట మరోసారి వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. వీరిద్దరి క్రేజీ కాంబినేషన్‌లో ఓ సరికొత్త ప్రేమకథా చిత్రం రూపుదిద్దుకోనుంది. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. 'నేషనల్ క్రష్' రష్మిక మందన్న ముఖ్య అతిథిగా విచ్చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ తొలి క్లాప్ కొట్టారు. నటుడు శివాజీ కెమెరా స్విచాన్ చేయగా, దర్శకులు వెంకీ అట్లూరి, కళ్యాణ్ శంకర్ చిత్ర బృందానికి స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలను నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. ఆదిత్య హాసన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. యువతను ఆకట్టుకునేలా ఈ ప్రేమకథను తీర్చిదిద్దనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల పలు విజయవంతమైన చిత్రాలకు సంగీతం అందించిన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు స్వరాలు సమకూర్చనున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూన్ నెల నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని చిత్ర నిర్మాతలు తెలిపారు. 'బేబీ' చిత్రం తర్వాత ఆనంద్, వైష్ణవి జోడీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ కొత్త సినిమా ఉంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని వారు వెల్లడించారు.

# అభిమాని బయోపిక్‌లో రామ్... 'ఆంధ్రా కింగ్ తాలూకా'గా టైటిల్ ఖరారు

యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన 22వ సినిమా టైటిల్‌ను అభిమానులతో పంచుకున్నారు. గురువారం రామ్ పుట్టినరోజు సందర్భంగా, ఈ చిత్రానికి 'ఆంధ్రా కింగ్ తాలూకా' అనే ఆసక్తికరమైన పేరును ఖరారు చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. పి. మహేశ్ బాబు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఇందులో ఒక థియేటర్‌లో టికెట్ కౌంటర్ వద్ద ఉండే వ్యక్తి, వీఐపీల కోసం టికెట్లు కేటాయిస్తుండగా, రామ్ పోతినేని వచ్చి తనకు 50 టికెట్లు కావాలని అడుగుతారు. ఏ తాలూకా అని అడిగితే, "ఫ్యాన్స్" అని రామ్ చెప్పే డైలాగ్ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

ఈ సినిమా ఒక అభిమాని బయోపిక్ అని చిత్ర యూనిట్ తెలిపింది. "సాగర్ అనే అభిమాని జీవిత కథ ఇది. అభిమానులు సినిమాను ఆరాధిస్తారు, కానీ ఈ సినిమా అభిమానులనే ఆరాధిస్తుంది" అంటూ నిర్మాణ సంస్థ తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పేర్కొంది. రామ్ పోతినేని ఈ చిత్రంలో సాగర్ అనే అభిమాని పాత్రలో కనిపించనున్నారు.




ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన సూర్య కుమార్ అనే సూపర్ స్టార్‌గా కనిపించనున్నారు. వీరితో పాటు రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వి.టి.వి. గణేష్ వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ సినిమాలో భాగం పంచుకుంటున్నారు.

నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోందని సమాచారం. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, వివేక్-మెర్విన్ ద్వయం సంగీతం సమకూరుస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు.

# చీరందంలో మాళవిక!



కేరళ కుట్టీ మాళవిక మోహనన్ టాలీవుడ్ ఎంట్రీకి ముందే తెలుగు ఆడియన్స్ ని ఊపేస్తోంది. %-%రాజాసాబ్%-% తో టాలీవుడ్ లో లాంచ్ అవుతున్నా? ఆ సినిమా తో సంబంధం లేకుండా క్రేజీ బ్యూటీగా మారిపోతుంది. ఎప్ప టికప్పుడు కొత్త కొత్త ఘాటు పోజులతో ఇంటర్నెంట్ సంచనలంగా మారడంతోనే ఇది సాధ్యమైంది. మాలీవుడ్..బాలీవుడ్ లో ఎలాగూ క్రేజ్ ఉంది. ఆ క్రేజ్ సైతం టాలీవుడ్ కి కలిసొస్తుంది.

రెండు పరిశ్రమల్లో ఇప్పటికే గ్లామర్ గేట్లు తెరిచేసేంది. సందర్భం వచ్చినప్పుడల్లా చిచ్చర పిడుగులా చెలరేగుతుంది. క్లీవేజ్ అందాలతో...థైషోస్ తో యువతని ఆకర్షిస్తుంది. ఇన్ స్టాలో సంచలనంగా మారు తుంది. సంప్రదాయ దుస్తుల్లో కనిపించడం చాలా అరుదు. తాజాగా అమ్మడు చీరందంలో తళుకులీన ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. ఇందులో అమ్మడు బ్లాక్ అండ్ బ్లాక్ అమ్మడి స్కిన్ టోన్ తళత ళలాడిపోతుంది. చేతిలో మినీ హ్యాండ్ బ్యాగ్ అంతే హైలైట్ అవుతుంది. నలుపు రంగు చీరపై మ్యాచింగ్ అదే రంగు రవిక ధరించి హొయలు పోయింది. చేతిలో స్మార్ట్ ఫోన్ తో సెల్ఫీలు దిగుతూ రకరకాల భంగిమల్లో కెమారాకి ఫోజులిచ్చింది. పెదాలకు ఎర్రని లిప్ స్టిక్.. ఐబ్రోస్ మధ్య లో ఎర్రటి స్టికర్.. చెవులకు ధరించిన బులకాలు మాళవిక అందాన్ని రెట్టింపు చేసాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. మాళవిక సోషల్ మీడియా అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఆ సంగతి పక్కనబెడితే మాళవిక రాజాసాబ్ ఎప్పుడు రిలీజ్ అవుదుందా? అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంది. కొంత మంది భామలు ఆన్ సెట్స్లో ఉండగానే రెండు..మూడు ఛాన్సులం దుకుంటే? ప్రభాస్ సరసన నటించినా మాళవికకు తెలుగులో కొత్త అవకాశాలు రాలేదు. అయితే బాలీవుడ్ లో మాత్రం ఛాన్సులు బాగానే అందుకుంటుంది.

# నా కథ సినిమాగా వస్తూ చూడాలని ఉంది: భజ్జీ



భారత క్రికెట్ చరిత్రలో అత్యంత గొప్ప బౌలర్లలో హర్భజన్ సింగ్ ఒకరు. తన స్పిన్ బౌలింగ్‌తో పాటు-, కీలక సమయాల్లో బ్యాటింగ్‌తోనూ ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించాడు. 'టర్బనేటర్'గా పిలువబడే హర్భజన్ క్రికెట్ కెరియర్ సినిమాటిక్ గా ఉంటుందని దాన్ని వెండితెరపై చూపిస్తే వర్కవుట్ అవుతుందని కొందరి ఒపీనియన్. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో భజ్జీ తన జీవిత కథ సినిమాగా వస్తే చూడాలని ఉందన్నాడు. అంతేకాకుండా తన రోల్ కు పాత్రకు న్యాయం చేయాలని భావిస్తున్న ఇద్దరు హీరోల పేర్లను వెల్లడించాడు. అందుల్లో ఒకరు విక్కీ కౌశల్ మరొకరు రణవీర్ సింగ్. తన పాత్రకు వీరైతేనే బాగుంటుందని చెబుతున్నాడు. ఇప్పటికే కపిల్ బయోపిక్ 83లో రణ్ వీర్ సింగ్ కపిల్ దేవ్ గా కనిపించాడు. బహుశా ఇదే రన్వీర్ తన పాత్ర కూడా చేస్తే బాగుంటుందని భజ్జీ భావిస్తున్నాడేమో. గతంలో రణవీర్ సింగ్ '83' చిత్రంలో కపిల్ దేవ్ పాత్రలో ఒదిగిపోయి, ఆ పాత్రను ఎంత అద్భుతంగా పోషించగలడో నిరూపించుకున్నాడు. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయం సాధించకపోయినా, రణవీర్ నటనకు మాత్రం ప్రశంసలు దక్కాయి. మరోవైపు, విక్కీ కౌశల్ 'ఛావా' చిత్రంలో తన పాత్రలో సీరియస్ నెస్ ను చూపించాడు. బాక్సాఫీస్ వద్ద రూ. 600 కోట్లకు పైగా వసూలు చేసాడు. హర్భజన్ సింగ్ బయోపిక్‌లో తన పాత్రను ఎవరు పోషిస్తారో, ఆ చిత్రం ఎలా రూపుదిద్దుకుంటు-ందో చూడాలి. విక్కీ కౌశల్ తన ఇంటెన్సిటీతో కాని రణవీర్ సింగ్ తన ఎనర్జీతో భజ్జీ పాత్రలో మెప్పిస్తారో లేరో చూడాలి.

# రాజ్‌తో సమంత..

## సతీమణి శ్యామాలి పోస్ట్ వైరల్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత వ్యాక్తిగత జీవితం గురించి రోజుకో వార్త వైరల్ అవుతూనే ఉంటోంది. ఎంతో ప్రేమించిన అక్కినేని నాగచైతన్యతో విడాకుల తర్వాత సింగిల్‌గా ఉంటుంది సమంత. నాగచైతన్య రెండో పెళ్లి చేసుకోని హ్యాపి లైఫ్ లీడ్ చేస్తున్నప్పటికి సమంత కూడా రెండో పెళ్లి చేసుకుంటే బాగుంటుందని అభిమానులు, సినీ ప్రియులు కోరుకుంటు-న్నారు. అయితే కొద్ది రోజులుగా దర్శకుడు రాజ్ నిడిమోదుతో తరచు కనిపిస్తోంది సామ్.. ఎక్కడికి వెళ్లిన సమంత పక్కన రాజ్ ఉంటున్నాడు. దీంతో ఆమె వైవాహిక జీవితం పై నెట్టింట రూమర్స్ గట్టిగానే ప్రచారం అవుతున్నాయి. అయితే రాజ్ నిడిమోరుకు ఇప్పటికే పెళ్లి అయ్యింది. ఇలాంటి టైం లో తాజాగా సమంత తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఇందులో రాజ్‌పై సమంత వాలినట్టుగా కనిపిస్తుంది. దీంతో ఈ వార్తలు మరింత పుంజుకున్నాయి. వారి బాండింగ్ రోజు రోజుకి బలపడుతుందిగా అని కొందరు కామెంట్ చేస్తున్నారు. ఈ ఫోటో సోషల్ మిడియాలో బాగా వైరల్ అయింది. అయితే తాజాగా రాజ్ సతీమణి శ్యామాలి తాజాగా ఎక్స్ వేదికగా ఒక సందేశాత్మక పోస్ట్ పెట్టింది.. 'నా గురించి ఆలోచించి, విని, మాట్లాడేవారితోపాటు నన్ను కలిసి, నాతో మాట్లాడి నా గురించి రాసే వారందరికి ప్రేమ, ఆశీస్సులు పంపుతున్నా' అనే పోస్ట్ ను ఆమె షేర్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ గా మారింది. కొంతకాలంగా ఎలాంటి పోస్ట్ షేర్ చేయని ఆమె ఉన్నట్టుండి ఇలాంటి సందేశం ఎందుకు షేర్ చేశారా? అని, ఆమె కచ్చితంగా సమంతని ఉద్దేశించే మాట్లాడుతూంది అని కామెంట్ లు విపడుతున్నాయి.

# సరిగమకు ది ప్యారడైజ్ ఆడియో హక్కులు




హిట్ 3తో సూపర్ హిట్ అందుకున్న నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది ప్యారడైజ్. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటంతో పాటలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ఆడియో హక్కులు భారీ ధరకు అమ్ముడుపోయినట్లు తెలుస్తుంది. ప్రముఖ మ్యూజిక్ కంపెనీ సరిగమ మ్యూజిక్ రూ. 18 కోట్లకు 'ది ప్యారడైజ్' ఆడియో రైట్స్‌ని దక్కించుకున్నట్లు సమాచారం. నాని కెరీర్‌లో ఒక సినిమా ఆడియో హక్కులకు ఇంత పెద్ద మొత్తం రావడం ఇదే మొదటిసారని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా విడుదల కాకముందే ఆడియో హక్కులు ఇంత పెద్ద మొత్తానికి అమ్ముడుపోవడం చిత్ర యూనిట్‌కు ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించింది. ఈ చిత్రం తెలుగుతో పాటు- హిందీ, తమిళ, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ మరియు స్పానిష్ భాషల్లో వచ్చే ఏడాది (2026) మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రం 1980ల కాలంలో హైదరాబాద్‌లో జరిగిన కొన్ని నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్నట్లు- సమాచారం. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.

# బెల్లంకొండ శ్రీనివాస్‌పై కేసు నమోదు



టాలీవుడ్ యువ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌పై హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రాఫిక్‌లో రాంగ్ రూట్‌లో వెళ్లడమే కాకుండా కానిస్టేబుల్‌తో దురుసుగా ప్రవర్తించారంటూ ఆయనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కాగా, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీ వద్ద శ్రీనివాస్ తన కారులో రాంగ్ రూట్‌లో వచ్చాడంటూ ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. కాగా, సదరు హీరోను ట్రాఫిక్ కానిస్టేబుల్ అడ్డుకుని హెచ్చరించారు. రాంగ్ రూట్‌లో ఎలా వస్తారంటూ కానిస్టేబుల్ ప్రశ్నించడంతో శ్రీనివాస్ అక్కడి నుంచి వెనక్కి వెళ్లిపోయారు. ఇక, ప్రస్తుతం ఈ యువ హీరో నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. భైరవం, టైసన్ నాయుడు, హైందవ, కిష్కింధపురి చిత్రాల్లో నటిస్తున్నారు.

# కలియుగ దాన కర్ణుడు టీజి



- 30 ఏండ్లుగా పేదలకు ఉచిత వివాహాలు
- కర్నూలు నగరంలో ప్రభుత్వ పాఠశాలకు టీజీ పేరు
- మసీదులు దేవాలయాల నిర్మాణాలకు చేయూత
- మహారాజా ప్యాలెస్ తలపించేలా టీజీ ఇల్లు



**కర్నూలు బ్యూరో, మే 8 ( రిపబ్లిక్ న్యూస్):**

భారతీయ వ్యాపారవేత్త రాజకీయ నాయకుడుగా టీ జి వెంకటేష్ ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచారు. కలియుగ దాన కర్ణుడిగా పేదల పాలిట పెన్నిధిగా వేలాది మంచి గుండెల్లో చిరస్తాయిగా నిలిచిపోయారు. ఆపద ఉందంటూ ఆయన గడప తొక్కిన వారికి లేదనకుండా అనేక రూపాలుగా సహాయ సహకారాలు అందించే నిజమైన దాన కర్ణుడు టీజీ వెంకటేష్ గత 30 సంవత్సరాలుగా టీజి వెంకటేష్ జన్మదినం మే 16 పురస్కరించుకొని కుల మత వర్గ తారతమ్యం లేకుండా వందలది జంటలకు ఉచితంగా వివాహాలు జరిపించారు. అంతే కాకుండా నగదు ప్రోత్సాహాలు కూడా అందించారు. తాళిబొట్టు కూడా ఆయనే అందించి వందలాది మంది పేదల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా నేడు ఈసారి ఏకంగా ప్రతి జంటకు రూ.80,000 నగదు ప్రోత్సాహం అందిస్తున్నారు. ఇంతవరకు ఇన్ని వివాహాలు ఏ రాజకీయ నాయకుడు ఏ రాష్ట్రంలో కూడా జరిపించి ఉండరని చెప్పవచ్చు. ఈ ఘన కీర్తి టీజీ వెంకటేష్ కి చెందుతొంది.. దూర ప్రాంతాల నుండి వచ్చే వారి దాహార్తి తీర్చేందుకు నగరంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. నగరంలోని ఎన్నో ప్రభుత్వ పాఠశాలలకు ఆదనపు గదుల నిర్మాణం కోసం, ప్రహరీ గోడ, బాలికలకు మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించేందుకు తన సొంత నిధులు ఖర్చు చేశారు. నగరంలో దాదాపుగా ప్రభుత్వ పాఠశాలకు టీజీ వెంకటేష్ పేరు పెట్టడం కోస మెరుపు. మసీదులు దేవాలయాల నిర్మాణాలకు కూడా ఆయన దాతృత్వంతో లక్షలాది రూపాయలు అందించారు. జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడా కారులను కూడా ఎంతగానో ప్రోత్సాహం మందించి తనవంతు సహాయ సహకారాలు అందించారు.

బిజెపి తరపున రాజ్య సభ సభ్యునిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం ఆయన కుమారుడు టీజీ భరత్ కూడా మంత్రిగా పని చేస్తున్నారు.

ఆయన చిత్తూరు జిల్లా మదనపల్లిలో టిజి గోపాల్ శెట్టి మరియు గౌరమ్మ దంపతులకు మే 16, 1950న జన్మించారు

ఆయన ఆదోనిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి బి.కాం పట్టా పొందారు . ఆయన 22-ఫిబ్రవరి-1973న టి.జి. స్వరాజ్య లక్ష్మీ కుమారిని వివాహం చేసుకున్నారు.

ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు మరియు టిజి భరత్ అనే కుమారుడు ఉన్నారు, అతను 2019 అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి వైయస్సార్సీపికి చెందిన అబ్దుల్ హఫీజ్ ఖాన్ చేతిలో ఓడిపోయాడు. తర్వాత తెలుగుదేశం తరుపునటీజి వెంకటేష్ కుమారుడు టీజి భరత్ పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మొదటి లిస్టులోనే ఆయన పరిశ్రమల శాఖ మంత్రిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనకు స్థానం కల్పించారు.

## టీజీ రాజకీయ జీవితం:

టీజి తన రాజకీయ ప్రయాణాన్ని తెలుగుదేశం పార్టీ (టిడిపి) తో ప్రారంభించారు . 1999 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో, ఆయన కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ (టిడిపి) అభ్యర్థిగా భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి వి. రాంభూపాల్ చౌదరిపై విజయం సాధించారు. 2004 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో, అతను అదే పార్టీ తరపున అదే నియోజకవర్గంలో పోటీ చేసి, భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) కు చెందిన ఎం. అబ్దుల్ గఫూర్ తరువాత రెండవ స్థానంలో నిలిచాడు. ఆ సంవత్సరం తరువాత ఆయన భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ అభ్యర్థిగా, 2009 ఎన్నికలలో గఫూర్‌ను ఓడించి, 2009లో కర్నూలు నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా (ఎమ్మెల్యే) ఎన్నికయ్యారు.ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకిస్తూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ, వెంకటేష్ మార్చి 2014లో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చారు.2014లో, ఆయన మళ్ళీ కర్నూలులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిలిచారు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్వీ మోహన్ రెడ్డి తర్వాత రెండవ స్థానంలో నిలిచారు. జూన్ 2016 నుండి ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజ్యసభలో ఆయన టిడిపి సభ్యుడిగా ఉన్నారు. 2013లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో మైనర్ ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు, వెంకటేష్ ఆంధ్రప్రదేశ్‌లోని ఆర్య వైశ్య సమాజానికి మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. వారు రాజకీయంగా తమ మార్గాన్ని కోల్పోయారని మరియు వారి వాణిజ్య సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన ఎత్తి చూపారు.2017 సెప్టెంబర్‌లో, వెంకటేష్ కంచ ఐలయ్యను దేశద్రోహిగా ఉరితీయాలని సూచించారు. ఐలయ్య రాసిన "సోషల్ స్మగ్లర్స్-కోమాటోస్" పుస్తకం మతపరమైన మరియు కుల ఆధారిత ద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉందని, దానిని నిషేధించాలని ఆయన అభిప్రాయపడ్డారు. 2019లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి)లో చేరారు. 2019లో రాజ్యసభ సభ్యుడిగా (ఎంపీ) ఎన్నికయ్యారు . రాయలసీమ హక్కుల కోసం పోరాడి రాయలసీమ హక్కుల వేదికను స్థాపించారు. అతను తన రాజకీయ జీవితాన్ని టిడిపితో ప్రారంభించి, తరువాత భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి, తరువాత తెలుగుదేశం పార్టీలో తిరిగి చేరి, 2019లో భారతీయ జనతా పార్టీలో చేరి, బిజెపి తరపున రాజ్యసభ సభ్యుడయ్యాడు.



## టీజీ వెంకటేష్ వ్యాపార జీవితం:

శ్రీ రాలయసీమ్ ఆల్కలీస్ అండ్ అలైడ్ కెమికల్స్ అనే కాస్టిక్ సోడా ఫ్యాక్టరీని విజయవంతంగా ప్రారంభించిన తర్వాత, వెంకటేష్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మరియు తమిళనాడులలో విస్తరించి ఉన్న అధిక-శక్తి కాల్షియం హైపోక్లోరైట్, విద్యుత్ ప్రాజెక్టులు, పవన శక్తి, జంతు వ్యాక్సిన్ల తయారీ, పెద్ద ఎత్తున ఉప్పు ఉత్పత్తి చేసే యూనిట్లు, సినిమా థియేటర్లు మరియు స్టార్ హెూటళ్ల తయారీలోకి విస్తరించాడు.ఆయన కొంతకాలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య సంస్థకు ఛైర్మన్‌గా ఉన్నారు.

## పారిశ్రామిక రంగంలోనే కాదు రాజకీయ రంగంలో కూడా పట్టింది బంగారమే

పారిశ్రామిక రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ టిజి వెంకటేష్ పట్టింది బంగారమవుతోంది. కర్నూలు శాసనసభా స్థానం నుంచి గెలిచిన ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన విజయానికి జీవిత నేపథ్యం, నిజాయితీ, చిత్తశుద్ధి కారణాలు. టిజి వెంకటేష్ ఆదోనీలోని టిజిఎల్ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఈ కుటుంబం రాయలసీమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన వ్యాపార, పారిశ్రామిక కుటుంబాల్లో ప్రధానమైంది. 1950 మే 16వ తేదీన జన్మించిన టిజి వెంకటేష్ సహనశీలత, సంయమనం, మొక్కవోని కృషి వల్ల రాజకీయాల్లో ఎదుగుతూ వచ్చారు. ఆయన కుటుంబానికి చెందిన వ్యక్తి కర్ణాటక శాసనసభలో కూడా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఆయన కుటుంబానిది స్వాతంత్ర్య సమరం నేపథ్యం. టిజి వెంకటేష్ కుటుంబ సభ్యుల్లో ఒక్కరు జాతీయ అవార్డు కృష్టి పండిట్ సాధించారు.

క్రీడా రంగంలోనూ టిజి వెంకటేష్ విశేష కృషి చేశారు. రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయన ఎన్నో ఇండోర్ స్టేడియాలను, ఆడిటోరియాలను స్థాపించారు. నీటికి కటకటలాడుతున్న కర్నూలు నగరానికి చాలా ఏళ్లుగా ఆయన ఉచితంగా నీటిని సరఫరా చేస్తున్నారు. తొలుత ఆయన తెలుగుదేశంలో ఉన్నారు. 1999 - 2004 మధ్య కాలంలో ఆయన తెలుగుదేశం నుంచి శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత కాంగ్రెసు అభ్యర్థిగా కర్నూలు నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు ఆయన రాయలసీమ హక్కుల వేదికను ఏర్పాటు చేశారు.

సత్ప్రవర్తనకు పెద్ద పీట వేసే టిజి వెంకటేష్ మద్యం సేవించనివారికి, ధూమపానం చేయనివారికి తన కర్మాగారాల్లోని కార్మికులకు నెలవారీగా అలవెన్సులు ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టారు. 1100 రూపాయల చొప్పున కార్మికుల భార్యలకు నేరుగా ఆ ఆలవెన్సు అందే ఏర్పాటు చేశారు. ఇటువంటి పథకాన్ని ప్రవేశపెట్టిన వ్యక్తి ప్రపంచంలోనే బహుశా టిజి వెంకటేష్ మొదటివారు. ఆయన సంస్థలు పలు జాతీయ, రాష్ట్ర అవార్డులు పొందాయి.

## కలియుగ దాన కర్ణుడు టీజీ వెంకటేష్

టీజీ వెంకటేష్ కలియుగ దాన కర్ణుడిగా కొనియాడ బడుతున్నారు. ఆపద వచ్చిందని ఆయన గడప తొక్కితే చాలు లేదనకుండా సహాయ సహకారం అందిస్తుంటారు. ఎంతో మంది పేద విద్యార్థులకు ఉన్నత విద్య చదవలేక ఇబ్బంది పడుతున్న వారికి కూడా ఆయన నగదు ప్రోత్సాహం అందిస్తుంటారు. ఉన్నత విద్యలో రాణిస్తున్న వారికి కూడా ఆయన సహకారం సంపూర్ణంగా ఉంటుంది. అందుకే ఆయనను కలియుగ దాన కర్ణుడిగా ప్రజలు అంటూ ఉంటారు. ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని వారికి కూడా ఆయన సహకారం ఉంటుంది.

## 30ఏండ్లు గా వందల మంది పేదలకు వివాహాలు

### ఈ సారి 80వేలు నగదు, తాళిబొట్టు

గత 30 సంవత్సరాలుగా టీజీ వెంకటేష్ వందలాది మంది జంటలకు ఉచితంగా వివాహాలు జరిపిస్తున్నారు. ఈసారి పుట్టినరోజు పండుగ సందర్భంగా టీజీ సమక్షంలో వివాహం చేసుకున్న ప్రతి జంటకు ?80,000 నగదు బహుమతి అందిస్తున్నారు. తాళిబొట్టు కూడా ఉచితంగా ఇస్తున్నారు. ఆయన కుల మత వర్గ తారతమ్యం లేకుండా ఈ వివాహాలు జరిపిస్తారు. వివాహాలు చేసుకునే స్తోమత లేనివారికి అండగా నిలుస్తున్నారు.

## నగరంలో మినరల్ వాటర్ ప్లాంట్ లు

నగరంలో పలు పనుల నిమిత్తం కర్నూలు నగరానికి వచ్చే గ్రామీణ ప్రాంతాల ప్రజల దా హార్తి తీర్చేందుకు నగరంలోని ప్రధాన ప్రాంతాలలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతంలోనే కాకుండా ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో కూడా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అదే ప్రజలకు ఎంతగానం ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా వేసవిలో వందనాలు మంది ప్రజల దాహం తీరుస్తున్నాయి.

## మసీదులు, దేవాలయాల నిర్మాణాలకు చేయూత

మసీదులు, దేవాలయాల నిర్మాణాలకు కూడా టీజీ వెంకటేష్ ఎంత గానో సహకరించారు. స్మశాన వాటికల ఏర్పాటు చేసేందుకు కూడా ఆయన ఆర్థిక సహాయం అందించారు. చర్చీల నిర్మాణాల కూడా సహకారం అందించారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి కూడ ఆర్థిక సహాయం అందించారు.

## ప్రభుత్వ పాఠశాలలకు టీజీ పేరు

అదనపు తరగతి గదులు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థుల సౌకర్యార్థం టీజీ వెంకటేష్ తన సొంత ఖర్చుతో ఎన్నో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు నిర్మాణం చేయించారు. ఈ పాఠశాలలకు టీజీ వెంకటేష్ పేరు పెట్టారు. అంతే కాకుండా ప్రహరీ గోడ నిర్మాణాలు కూడా చేయించారు . బాలికలకు ఇబ్బంది లేకుండా టాయిలెట్లు ఏర్పాటు చేయించారు. షాదీ ఖానా లు నిర్మాణం చేసేందుకు సహకారం అందించారు.



## మహారాజా ప్యాలెస్ ని తలపించేలా టీజీ గృహం

కర్నూలు నగరంలో సంకల్ బాగ్ లో నిర్మించిన టీజీ వెంకటేష్ స్వగృహం మహారాజా ప్యాలెస్ ను తలపిస్తుంది. మైసూర్ మహారాజా ప్యాలెస్ లా అద్భుతంగానిర్మించడంతో కర్నూల్‌కే తలమానికంగా నిలిచింది.. ఇల్లు లోపలి భాగం చూస్తే కళ్ళు చె దిరిపోతాయి. ప్రత్యేకంగా తెప్పించిన పాలరాతి కట్టడాలు చూస్తే ఆహుతులు ఆశ్చర్యపోతారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com